


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13 జూన్ 2025 17 పేజీలు


# జూన్ ..
# భయం.. భయం..









- తల్లిదండ్రుల గుండెల్లో గుబులు
- రైతు పరిస్థితి మరింత దయనీయం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

జూన్ నెల తీవ్రమైన ఎండ వేడిని దాటి వర్షపు చినుకులతో వాతావరణం చల్లబడి అందరికీ హాయ్.. నిచ్చే నెల.. అయితే సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులకు పిల్లల చదువుల ఫీజుల మోత, వానకాలం పంటల పెట్టుబడులు, ఇతర ఖర్చులతో గుండెల్లో గుబులు పుట్టే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేది జూన్ నెలలోనే. ఈ నెలలోనే మామూలు ఖర్చులతోపాటు అదనంగా పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులు, పల్లె ప్రాంతాల్లో వ్యవసాయ పెట్టుబడుల ఖర్చులతో సామాన్య కుటుంబాలు నలిగిపోతుంటాయి.

2లో

## విద్యతో ఆర్థిక
# అసమానతలు దూరం

- విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి
- ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





సూర్య రాజన్న సిరిసిల్ల.

విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని


(మిగతా 2లో)

## క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు
# స్వీయ పరీక్ష తప్పనిసరి

2లో

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- పోలీస్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

సూర్య కరీంనగర్ ప్రతినిధి




## కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా అశ్విని తానాజీ వాకడే

- కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రపుల్ దేశాయి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు గురువారం జరిగాయి. అందులో భాగంగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా అశ్విని తానాజీ వాకడే (లోకల్ బాడీస్) నియమించబడ్డారు. ఆ స్థానంలో ఉన్న ప్రపుల్ దేశాయి కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా నియామకం చేబడ్డారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన చాహత్ బాజ్పేయి వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.



# జూన్.. భయం.. భయం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**- మూడు పువ్వులు.. ఆరు కాయలు.**

జిల్లాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా విద్యా వ్యాపారం విరాజిల్లుతున్నా.. విద్యా శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఓ వైపు ప్రభుత్వం ప్రకటించిన ఫీజులను అమలు చేయని విద్యా సంస్థలు తమ అజెండా ప్రకారం మామూలుగానే అధిక ఫీజులను గుంజడం ప్రారంభిస్తాయి. కొన్ని విద్యా సంస్థల కైతే అనుమతులు కూడా సక్రమంగా లేకపోయినా ఫీజుల విధానం చూస్తే తల్లిదండ్రులకు టార్చర్ లాగే ఉంటుంది. యూనిఫారాలు, పుస్తకాలు అన్ని అక్కడే డబుల్ ధరలకు కొనాలి. అడిగే నాథుడే లేకపోవడంతో ఆ విద్యా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అధికారులు వీటిపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ జూన్ నెలలో ఎదురయ్యే అదనపు ఖర్చులు, విద్యార్థుల ఫీజులు, వానకాలం వ్యవసాయ సాగు పెట్టుబడులు, మధ్యతరగతి రైతు కుటుంబాల ఖర్చులకు పడుతున్న అవస్థలు వారిని ముచ్చెముటలు పట్టిస్తాయి.

**- పెరిగిన బడి ఫీజులు.**

ఈ ఏడాది బడి ఫీజులు 10 శాతం నుంచి 30 శాతం పెరిగాయి. అదేవిధంగా పంటల సాగు విత్తనాల ధరలు సైతం పెంచారు. వ్యవసాయ యాంత్రికరణతో ఖర్చులు తగ్గించుకోవచ్చని చెబుతున్న క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఇంకా ఉండటం లేదు. ఇంటి ఖర్చులు, నిత్యవసర ధరలు ప్రతి ఏడాది పెరుగుతున్నాయి. ఆర్థిక శాఖ నిపుణుల ఆలోచన ప్రకారం ఆరు శాతం పెరుగుతున్నాయని చెబుతున్నారు. రైతులకు రుణాలు సకాలంలో అందడం లేదు బ్యాంకర్లు అనేక కొర్రీలు పెడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో పరిస్థితి చక్కదిద్దాల్సిన అవసరం ఏర్పడింది. విద్యావ్యవస్థలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు తగ్గించేలా చొరవ తీసుకోవాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు అదుపు చేసుకోవడానికి మార్గాలు అన్వేషించుకోవాలి. ఖర్చులు అదుపు తప్పకుండా చూసుకుంటే కొంతలో కొంత మేలు జరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

**- తల్లిదండ్రులపై తీవ్ర భారం.**

ఫీజుల మోతతో తల్లిదండ్రులపై తీవ్రమైన భారం పడుతుంది. గ్రామీణ స్థాయిలోని ప్రైవేటు పాఠశాలల్లో ఒకరకంగా, పట్టణాల్లో మరో విధంగా ఫీజులు ఉంటున్నాయి. హైదరాబాదు లోని హాస్టల్లో పిల్లల్ని చదివించాలంటే ఖర్చుల మోత మోగిపోతుంది. ఫీజుల నియంత్రణ లేకపోవడంతో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో కేవలం ఎల్ కేజీ చదువుల కోసమే రూ 25 వేల వరకు ఖర్చు అవుతుండగా, ఐదో తరగతిలో ఆ ఖర్చు రూ 35 నుండి 40 వేల వరకు అవుతుంది. హాస్టల్ వసతి ఉంటే ఆ ఖర్చు అదనం ఇందుకోసం రూ 40 వేల నుంచి 50 వేలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు ప్రాథమిక ప్రవేశ రుసుము 3 వేలు, స్కూలు ఫీజు 15 వేలు, పుస్తకాలకు 5 వేలు, యూనిఫామ్ 3 వేలు కాగా దూరాన్ని బట్టి బస్సు రవాణా ఎనిమిది నుంచి పదివేలు, హాస్టల్ వసతి కావాలంటే 40 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుంది.

**- జిల్లాలో 168 ప్రైవేట్ పాఠశాలలు.**

పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో సుమారు 168 ప్రైవేట్ పాఠశాలలున్నాయి.అందులో రామగుండంలో 54, పెద్దపల్లిలో 35, సుల్తానాబాద్ లో 17, మంథనిలో 15, ధర్మారం, రామగిరి లలో 9 చొప్పున, ఓదెలలో 6, పాలకుర్తిలో 5, ముత్తారం, జూలపల్లి ,శ్రీరాంపూర్ లలో 4 నాలుగు చొప్పున, స్టోరీ ఎలిగేడు అంతర్గాం మండలాల్లో 3 చొప్పున పాఠశాలలు ఉన్నాయి. వీటితోపాటు సుమారు 50 జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

**- అధికారులు జర దృష్టి సారించండి..**

జిల్లాలో ప్రతి ఏడాది విద్యా వ్యాపారం కోట్లలో జరుగుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పాఠశాలలు పున ప్రారంభం అయినా సందర్భంగా ఇప్పటికే చాలావరకు పాఠశాలలు పుస్తకాలు యూనిఫా రాలను విక్రయించే పనిలో ఉన్నాయి. కానీ ఈ విషయము తమది కాదన్నట్లుగా విద్యాశాఖ వ్యవహరిస్తుంది. వ్యాపారం రూ లక్ష దాటితే రిజిస్ట్రేషన్ తప్పనిసరి కానీ విద్య పేరుతో విక్రయాలు చేస్తూ పన్నుల బారి నుంచి తప్పించుకుంటున్న పట్టించుకోకుండా చిన్నా చితక వ్యాపారాలు చేసే వారిని ముక్కు పిండి వసూలు చేస్తున్న వాణిజ్య పన్నుల శాఖ, ఆదాయపు పన్నుల శాఖ ల అధికారులు ప్రైవేటు పాఠశాలలపై కన్నెత్తి కూడా చూడకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు జర చూడండి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తు న్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందుతునికి ఐదేళ్ల జైలు శిక్ష

**- వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

హత్యాయత్నం కేసులో నిందుతునికి ఐదేళ్ల జైలు శిక్ష.. 400 రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ రువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వేముల సుమ కొడుకు అయిన వేముల సాయి చరణ్ అనే వ్యక్తి అక్టోబర్ 25, 2020 న దసరా సందర్భంగా గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం వద్ద జరుగు దసరా సంబరాలకు వచ్చి ఉండగా అదే గ్రామానికి చెందిన కట్ట గంగరాజు అనే వ్యక్తి మద్యం సేవించి మద్యం మత్తులో సిమెంట్ ఇటుకతో చరణ్ పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయగా, చరణ్ తల్లి వేముల సుమ బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారులు సిఐలు నవీన్ కుమార్, బన్సీలాల్ లు దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, సీ ఎం ఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాదించగా, కేసు పూర్వపాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సిఐలు నవీన్, బన్సీలాల్, ఎస్ఐ శ్రీనివాస్ ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్ ఎస్.ఐ రాజ్ కుమార్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సీ ఎమ్ ఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూద్దన్ కోర్ట్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యతో ఆర్థిక అసమానతలు దూరం

(మొదటి పేజి తరువాయి)

సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు.ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాఠాలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పెద్దపెల్లి జిల్లాలో పర్యటించనున్న మంత్రులు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లాలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. జిల్లాకు నూతనంగా మంజూరు అయిన నాలుగు పోలీస్ స్టేషన్‌ల ప్రారంభోత్సవం, లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లుల పంపిణీ, సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించనున్నారు, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,చందపల్లి, రాంపల్లి లో నిర్మించిన 384 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అనంతరం చందపల్లిలో నిర్వహించే బహిరంగ సభలో మంత్రులు పాల్గొని ప్రసంగించనున్నారు.జిల్లాలో మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## సాంకేతిక పరిజ్ఞానంను రైతులు లబ్ధి పొందాలి

**సూర్య, హుజురాబాద్**



రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని వాటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం హుజురాబాద్ లోని రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు నిర్వహించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. వివిధ రకాల వరి చీడలు పీడలు, సమస్యలు పరిష్కారాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానము ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. శ్రీధర్, డా. అవినాష్, లింగం, హైదరాబాద్ ఎన్ఏఏఆర్ఎం శాస్త్రవేత్త, డా. సువర్ణ, జి. వేణు గోపాల్ లు ఆయిల్ ఫామ్, అంతర పంటల సాగు, పంట మార్పిడి పై అవగాహన కల్పించారు. నూతన సాంకేతికను జోడించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులు కొంత పాటిస్తూ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పొద్దుటూరి సతీష్ కుమార్ రెడ్డి, నిఖిల్ కుమార్, ప్రవంతి రైతులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 13 జూన్ 2025


# ఘనంగా జడ్పీహెచ్ఎస్ పునఃప్రారంభ వేడుకలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2025-26 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి పున:ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ మాజీ కౌన్సిలర్ సంగ హనుమవ్వ ప్రత్యేక అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్, విశిష్ట అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరోజ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన సంగ స్వామి యాదవ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వెంటనే పాఠశాలకు రంగులు వేయడం కోసం పెయింట్



ను అందజేశారు. ఈ ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ అందించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. పాఠశాల హెచ్ఎమ్ సిహెచ్ జీవనజ్యోతి మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఆనందోత్సహాలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదే విధంగా పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరగడానికి గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఎం సదయ్య మాట్లాడుతూ పాఠశాలకు పెయింట్‌ను అందించిన సంగ స్వామియాదవ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బి.మాధవి లత, ఎల్. కిరణ్ కుమార్, టి. సత్యనారాయణ, ఆర్. మల్లేష్, బి. శ్రీనివాస్ ఎల్. రవి, స్తంభంపల్లి తిరుపతి ఇందిరమ్మ కమిటీ మెంబర్, పాశం కిషన్ రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గుడిసె శ్రీనివాస్ రెండవ వార్డ్ యూత్ అధ్యక్షులు, రేగుల నరసయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్, చంద్రగిరి విజయానంద్ ఇందిరమ్మ కమిటీ మెంబర్, గ్రామ యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోగిన బడిగంట

**సూర్య, సిరిసిల్ల టౌన్**



రెండు నెలల విరామం తర్వాత బడిగంట మ్రోగింది.వేసవి సెలవులో తర్వాత నేటి నుండి సర్కారు పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మెరుగైన సౌకర్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. వేసవి సెలవులకు సెలవిస్తూ సర్కారు బళ్ళు పున:ప్రారంభమయ్యాయి.ఆడుతూ పాడుతూ ఎంజాయ్ చేసిన చిన్నారులు ఒక్కసారిగా బడిబాట పట్టారు. ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్న ఫలితాలు, కల్పిస్తున్న సౌకర్యాలతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల భారంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 1300 మంది విద్యార్థు లు కొత్తగా అడ్మిషన్లు పొందారు.గత సంవత్సరంలతో పోలిస్తే ఈ సంవత్సరం రెండింతల అడ్మిషన్లు జరిగాయి.కొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలలకునో అడ్మిషన్లు బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫీజుల నుండి మొదలుకొని చదువుల విషయంతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉండడంతో ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ,విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడంతో గురుకులాలు విజయవంతం అవుతున్నాయి.తమ పిల్లల్ని గురుకులాల్లో వేస్తే మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాటిలో అడ్మిషన్ కోసం రికమండేషన్లు కొనసాగిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 51 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో గురుకులాలు 22, కేజీబీవీలు13, ఒకటి మదర్స పాఠశాలలన్నీ నేటి నుండి పునర్పారంభమయ్యాయి.

## సుద్దాలలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**సూర్య, కోనరావుపేట**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు గురువారం కోనరావుపేట మండలం సుద్దాల రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంను నిర్వహించారు. రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా,చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం జీవ ఎరువుల పై అవగాహన కల్పించారు.అలాగే వరిలో నాణ్యమైన సన్నంరకం, దొడ్డు రకాలు,అగ్గి తెగులును తట్టుకునే రకాలు గురించి తెలియజేశారు. పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట భీమా పొందే విధీ విధానాలను రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం యొక్క ఆవశ్యకతను విపులంగా వివరించారు. సుస్థిరమైన వ్యవసాయంలో పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యతను, సాగునీటి యాజమాన్యం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడం, కోతుల నుండి పంటను కాపాడుట,సకశేరుక కీటకాల,నిర్వహణపై సమాచారాన్ని వివరించారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో అధికారులతో పంటకు సంబంధించిన విషయాల పై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. మాధవి, డా. ఏ వెంకట్రామ్,మండల వ్యవసాయ అధికారి పి సందీప్, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## కొలనూర్ జెడ్పీ హై స్కూల్‌లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ

**సూర్య, కోనరావుపేట**



కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు గురువారం పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి, అదే సందర్భంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మెరుగు స్రవంతి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ వీర వేణి తిరుపతి యాదవ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్ర పర్శరాములు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను ఉపయోగించుకుని ఉత్తమంగా చదవాలని సూచించారు. "మన ఊరి బడికి మనమే మద్దతు ఇవ్వాలి" అంటూ గ్రామస్థుల సహకారం కోరారు. గత రెండేళ్లుగా 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని, ఈ ఏడాది కూడా అదే రీతిలో ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఈ నెల 14వ తేదీ శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

## పేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- వీర్నపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశరాజు కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మంజూరైనా ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న సంవత్సరం కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి పనిచేస్తుందని కొనియాడారు. ఇంకా ఎవరైనా ఇల్లు లేని నిరుపేదలు ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో మిడ్ మనేర్ ప్రాజెక్టును పరిశీలించారు

**- జాయింట్ సెక్రటరీ సెంతల్ రాజన్ చొక్కాలింగం**

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) ప్రాజెక్టును సెంట్రల్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ జాయింట్ సెక్రటరీ సెంతల్ రాజన్ చొక్కాలింగం ఆధ్వర్యంలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సైంటిస్ట్ సుధీర్ కుమార్, కృష్ణ గోదావరి బేసిన్ ఆర్గనైజషన్ ఈ.ఈ ధీరజ్ సింఘాల్‌లు పరిశీలించారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలు ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు వాటర్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలు తెలుసుకొని, ఇక్కడి నుండి ఏయే ప్రాంతాలకు వాటర్ పంపిస్తారో డేటా తీసుకున్నారు. ప్రాజెక్టును గేట్ల ద్వారా వాటర్ రిలీజ్ చేసేప్పుడు తీసుకునే చర్యలు, ప్రజలకు ఎలా చెప్తారు అని ఇంజనీర్లను అడిగి వివరాలు సేకరించారు. ప్రాజెక్టు కింద ఆయకట్టు వివరాలు, మిగతా ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం సెంతల్ రాజన్ మాట్లాడుతూ: ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజనలో భాగంగా హర్ ఘర్ జల్, హర్ ఖేతి పానీలో పథకాన్ని ఇక్కడ అమలు చేసేందుకు ప్రాజెక్టును పరిశీలించినట్లు తెలిపారు. మరో రెండు రోజులపాటు శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేర్) ప్రాజెక్టు నుండి వాటర్ వెళ్లే ఇతర ప్రాజెక్టులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తా మని



తెలిపారు.ఆయన వెంట ప్రాజెక్టు ఈ.ఈ జగన్, డీ.ఈలు రాజు, శ్రీనివాస్, ఏ.ఈలు రాధిక, అనుపమ, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 13 జూన్ 2025



# సమయ పాలన పాటించని అధికారులు

**- తూతూ మంత్రంగా రెవెన్యూ సదస్సులు - ప్రజలకు అవగాహన కల్పించడం లో అధికారులు విఫలం**

<ins>సూర్య, రాయికల్</ins>



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమం మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభాస్ ఫాలౌతున్నదని విమర్శలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ నిర్ణయించిన ప్రకారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి,ప్రజల నుండి వినతులు స్వీకరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడంతో ఇట్టి కార్యక్రమం అభాశు పాలవుతున్నదని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని రైతుల యొక్క భూ సమస్యల పట్ల ముందస్తుగా అవగాహన కల్పించి, వారి నుండి వినతులు స్వీకరించాలని జిల్లా రాష్ట్ర అధికారులు తెలుపుతున్నప్పటికీ కింది స్థాయి అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో భూభారతి కార్యక్రమం ఆదిలోనే హంస పాదు అన్న చందంగా మారిందని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తమకు నిర్దేశించిన గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు ఆదేశించినప్పటికీ కిందిస్థాయి అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ సమయాని కంటే ముందే సదస్సులు ముగించుకొని కార్యాలయాలకు వెళ్ళిపోతున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగించే విధంగా గ్రామాల్లోని నాయకులకు,రైతులకు ముందస్తుగా సమాచారం అందించి,ప్రజల నుండి ఎక్కువ మొత్తంలో వినతులు వచ్చే విధంగా చూడాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు ముందస్తుగా గ్రామాల్లోని నాయకులకు,రైతులకు ఎలాంటి సమాచారం తెలుపకుండా, తూతూ మంత్రంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని వివిధ గ్రామాల రైతులు అఖిలపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. తాము వ్యవసాయ పనులు ముగించుకొని సమయానికి లోపు వచ్చి చూస్తే,అధికారులు ఎవరు కనబడడం లేదని రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చెప్పేది ఓలాగైతే,కిందిస్థాయి అధికారులు ఆచరించేది మరోలాగా ఉందని మండల ప్రజలు తెలుపుతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ సదస్సులో పాల్గొనే అధికారులకు సరైన సమయపాలన పాటించే విధంగా జిల్లా అధికారులు ఆదేశించాలని,ప్రజల యొక్క వినతులను స్వీకరించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ వాటిక పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

<ins>సూర్య జగిత్యాల ప్రతినిధి</ins>




జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం సీడిపివో మమతా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక అనగా పెరటి తోట పెంచడం ద్వారా రోజువారి అందించే ఆహారంలో పెస్టిసైడ్ వాడని పోషక విలువలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలు గర్భిణీలు బాలింతలు పిల్లలకు ఒకపూట సంపూర్ణ భోజనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు అందించే గుడ్లు బాలామృతంలో ఉన్న పోషక విలువలు గురించి తల్లులకు అవగాహన కల్పించడంతోపాటు పిల్లలకు రోజువారి వీటిని అందించడం ద్వారా వారి పెరుగుదలలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు స్నేహపూరితమైన వాతావరణంలో విద్యను అందిస్తూ వారి మానసిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని,మంచి అలవాట్లు, సంభాషణ, ఆట,పాట, కథ, సృజనాత్మకత, సంసిద్ధులతో కూడినటువంటి విద్యను అందించబడునని తల్లులందరు తప్పనిసరిగా తమ ఇంటిలో టెర్రస్ గార్డెన్ లేదా పెరటి తోటలు లేదంటే ఉన్న స్థలంలోని చిన్నగా కుండీలలో వీలైన విధంగా అవసరమైన ఆకుకూరలు కరివేపాకు,బచ్చలి,పుదీనా, గోంగూర, కొత్తిమీర, మెంతి లాంటివి పెంచుతూ వాటిని రోజువారి ఆహారంలో పిల్లలకు, కుటుంబ సభ్యులకు అందించాలని తెలుపనైనది. ప్రభుత్వం వారు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పాల్గొన్న తల్లులకు పిల్లలకు సేమియా పాయసం అందించబడింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య, అంగన్వాడీ టీచర్స్ పద్మారాణి, జమున, శైలజ, గర్భిణీలో బాలింతలు,ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

<ins>సూర్య జగిత్యాల ప్రతినిధి</ins>



యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రధాన సమస్య యావర్ రోడ్డు అని, జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగింది అన్నారు. 2018 లో యావర్ రోడ్డు విస్తరన చేపడితే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తదో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు విస్తరించారు అన్నారు. విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేది, ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెర పైకి తీసుకు వచ్చి ఐదేళ్లు గడిపారు అని విమర్శించారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు యావర్ రోడ్డు విస్తరణ ప్రధానంగా సమస్యగా భావిస్తున్న తరుణంలో ప్రణాళిక బద్దంగా, యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ 50 కోట్లు వెచ్చించాలి అన్నారు.యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో రోడ్డు నిర్మాణానికి కూడా ఎంపీ సహకారం తీసుకుని నిధులు మంజూరు చేసుకునే అవకాశం ఉంది అన్నారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్‌కు లేఖ రాశాను.నూకపల్లి లో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో బండ శంకర్, కొత్త మోహన్, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, చందా రాధ కిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్,గుండా మధు, గిరిధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

<ins>సూర్య-కథలాపూర్</ins>



జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురు వారం ఎంఈవో శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డిలు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ పంపిణీ చేశారు.మండలంలోని కథలాపూర్, సిరికొండ పాఠశాలలో విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాలు, యునిఫామ్స్, నోట్ బుక్కుల పంపిణి ఆనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజారు కావాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధినేని లింగా రావు, న్యావనంది శేఖర్, నల్ల శంకర్, బావు కిసాన్, ప్రధానోపాధ్యాయులు వనతడుపుల రవి కుమార్, చంద్ర శేఖర్, అనిత,శ్రీనివాస్, విజయ్,అశోక్, కవిత, సలఉద్దీన్, విజయ్, లక్ష్మి నారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

<ins>సూర్య మెట్‌పల్లి</ins>



గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించి సౌకర్యాలపై అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు పలు సమస్యలు ఎమ్మెల్యేకు వివరించగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ళ కిషోర్, నాయకులు ఆకుల ప్రవీణ్, బర్ల అర్జున్ తదితరులు ఉన్నారు.

## ఎస్పీని కలిసిన టౌన్ సీఐ కరుణాకర్

<ins>సూర్య జగిత్యాల ప్రతినిధి</ins>



జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పెరుక కరుణాకర్ ఎస్పీ అశోక్ కుమార్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు.

## వనమహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి

**- ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి**

<ins>సూర్య పెగడపల్లి</ins>



వర్షాకాలం దృష్ట్యా నిర్వహించబోయే వనమహోత్సవానికి నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంగళాయ పేట గ్రామంలో గల నర్సరీని గురువారం ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో నిర్వహించబోయే వన మహోత్సవానికి మొక్కలను సంసిద్ధంగా ఉంచాలని, వన సేవకులను క్షేత్ర సహాయకులను మొక్కలను సెగ్రియేషన్ చేస్తూ మొక్కలను సంరక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్ర సహాయకునికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం.మహేందర్, పంచాయతీ సెక్రెటరీ కిరణ్ బాబు, ఎంపీడబ్ల్యూ సిబ్బంది మల్లయ్య, క్షేత్ర సహాయకులు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరైన జిల్లా విద్యాధికారి

<ins>సూర్య మేడిపల్లి</ins>



గురువారం రోజు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో మేడిపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వ హించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి కే రాము హాజరై పోషకులతో మాట్లాడారు. విద్యార్థుల యొక్క జీవితంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనది విద్య అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్య పట్ల సమయం కేటాయించి ప్రతి నెల మూడవ శనివారము నిర్వహించే సమావేశానికి హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం మొదటిరోజు హాజరైన విద్యార్థులకు యూనిఫాం, టెస్ట్ బుక్కులు, నోటుబుక్కు లను విద్యాధికారి రాము అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ వాడినేటర్లు చిప్ప సత్యనారాయణ, కే మహేష్, ఎన్ అనుపమ, మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య, కేజీబీవీఎస్ఓ నిషాద్ సహిదా, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 13 జూన్ 2025




# విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాలలో బడిపాట కార్యక్రమం లో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్సీకి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్‌తో పాటు బిజెపి నాయకులు కర్రే సంజీవరెడ్డి, గూడేపు జనార్దన్ రెడ్డి, చిలువేరు సంపత్ కుమార్‌లు శాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థుల కు బడిబాట కార్యక్రమంలో భాగంగా పుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ చేసి కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోదించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ కనబరిచి ఆటల్లో గెలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. బడిబాటలో ప్రతి ఇంటికి ఉపాధ్యాయులు తిరిగి ఒక ఉపాధ్యాయుడు 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చే విధంగా చూడాలన్నారు. దేశంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధి పది ఏండ్ల బీజేపీ పాలనలో నరేంద్ర మోడీ చేసి చూపెట్టారన్నారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ యుద్ధ విమానాలచే యుద్ధం చేసి విజయం సాధించే విధంగా చూశారన్నారు. నరేంద్ర మోడీ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, మండల విద్యాధికారి మహేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్, ఉపాధ్యాయులు బిజెపి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేయా లని డిఐఈఓ నోడల్ అధికారి కల్పనకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లా డుతూ ఉద్యమ పోరాటాల ఫలితంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని సాధించుకోవడం



జరిగిందని అన్నారు. అయిన ప్పటికీ కళాశాల నూతన భవనానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినప్పటికీ కూడా నూతన భవనాన్ని నిర్మించకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సుమారు 500 మంది వరకు విద్యార్థినిలు దూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. వాళ్లకు కనీసం సరిపడా తరగతి గదులు లేనటువంటి పరిస్థితి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు తమ్మనవేని అభిరామ్, శశాంక్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్‌లకు అధికారుల కేటాయింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**









పరిపాలన సౌలభ్యం కొరకు ఇటీవల ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన ఎలిగేడు, పెద్దపల్లి రూరల్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్‌లను శుక్రవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులు ప్రారంభించను న్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా ప్రారంభించబోయే పోలీస్ స్టేషన్‌లకు తాత్కాలికంగా అధికారులను నియమిస్తూ గురువారం సాయంత్రం రామగుండం కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పురుషోత్తం, పెద్దపల్లి రూరల్ గా మల్లేష్, ఎలిగేడు ఎస్సై గా టి. సత్యనారాయణ, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జి అశోక్ రెడ్డిలను నియమిస్తూ రామ గుండం కమిషనర్ అంబర్ కిషోర్ జా ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం మంత్రులు ప్రారంభించబోయే నాలుగు పోలీస్ స్టేషన్ లను కలుపుకొని జిల్లాలో పోలీస్ స్టేషన్ల సంఖ్య 22కు చేరింది.

## కుక్కల బెడద, మంచినీటి సమస్యను పరిష్కరించండి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో శానిటేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, కుక్కల బెడద, మంచినీటి సమస్య లతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక సంస్థల తరపున, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ని స్వయంగా కలిసి డివిజన్ లో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. 25 వ డివిజన్‌లో పిల్లలు, మహిళలు రోడ్లపై నడుచుకుంటూ వెళ్లాలంటే భయానక పరిస్థితి నెలకొందని కమిషనర్‌కు తెలిపారు. వీధి కుక్కలు పిల్లలను ఎత్తుకెళ్లడం, కొన్నిసార్లు పిల్లలను లేదా పెద్దలను కూడా కాటు వేసే ప్రమాదం ఉందని, ఇంకా వేరే విధంగా హాని కలిగించే అవకాశం ఉన్నందున వెంటనే కుక్కల బెడదను నివారించాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు ప్రతిరోజు అందించాల్సిన సురక్షిత



మంచినీరు సక్రమంగా రావడం లేదని, చాలామంది కూలీ పనులు చేసుకునే వారు తమ డివిజన్ లో ఉండడం ద్వారా సమయానికి మంచినీరు రాకపోవడంతో త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించాలని అదనపు కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. శానిటేషన్ నిర్వహణ సరిగ్గా లేకపోవడం ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు 25వ డివిజన్ లో ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## పదాధికారులకు శిక్షణ

**సూర్య పాలకుర్తి**



మండల ఐకెపి అధికారులు మండలానికి చెందిన కొత్తగా ఎంపికైన గ్రామ పదాధికారులకు గురువారం శిక్షణ ఇచ్చారు. పదాధికారుల విధులు బాధ్యతలు సేవలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసినందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ఏపీఎం సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో SERP నుండి నవీన్, రవీందర్ రావు, రవి, స్నేహ, సీసీలు, వివోలు హాజరయ్యారు.

## కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

రామగుండం సింగరేణి సంస్థ RG-2 సెక్టార్- 3 స్కూల్లో ఈ ఏడాది నుంచి CBSE సిలబస్ ప్రారంభించారు. ఇందులో కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంస్థ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ను కోరినట్లు TBGKS నాయకులు ఐలి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సింగరేణి స్కూల్లో మరిన్ని సౌకర్యాల పెంపుదల విషయాలపై చర్చించామన్నారు.



## బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన జోడు రమేష్ (39) ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు రమేష్ (2000-01) పదవ తరగతి స్నేహితు లు గురువారం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూ తి తెలిపారు. రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించా రు. రమేష్ పదవ తరగతి స్నేహితులు తలోకొంత పోగుచేసి రూ 20 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడు రమేష్ భార్య సుమలతకు అందజేశారు. స్నేహి తుని కుటుంబానికి ఆపదలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఆర్థిక సహాయం అందించిన రమేష్ స్నేహితులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజాల శ్రీనివాస్, మేడుద శ్రీనివాస్, రేకుల నరేష్, మిర్యాల మల్లేష్, బాకారపు రమేష్, దేశిని రాజేందర్ పాల్గొన్నారు.

## మండలంలో నకిలీ విత్తనాలను అరికట్టాలి

**- మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. అంజని**

**సూర్య మంథని**



మంథని మండలంలో నకిలీ విత్తనాలను అరికట్టాలని మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.అంజని పేర్కొన్నారు. పట్టణంలో ఎరువులు, విత్తనాల విక్రయ డీలర్ షాపులను గురువారం ఆమె మంథని పోలీస్ అధికారి ఎస్.ఐ డి.రమేష్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనధికారికంగా విత్తనాలు మరియు ఎరువులను అమ్మిన, వాటికి సరియైన రసీదులు ఇవ్వకున్నా కఠిన చర్యలు తీసుకోబడతాయని డీలర్లను హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులను గ్రామాలలోని షాపుల్లో విడిగా సంచులలో విక్రయించినట్టు సమాచారం తెలిస్తే సంబంధిత వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆడిట్ చేయబడిన లాభాల గణాంకాలను తక్షణమే ప్రకటించండి

## - హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్‌లో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సాధించిన గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేయబడిన లాభాల గణాంకాలను తక్షణమే యాజమాన్యం ప్రకటించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఇట్టి విషయమై సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు ఒక లేఖ రాశారు. సింగరేణి కార్మికులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించి వారి నిబద్ధతను, కృషిని మరోమారు రుజువు చేసుకోవడం జరిగిందని తెలిపారు. వార్షిక లాభంలో 35 శాతం వాటాను కార్మికుల మధ్య పంపిణీ చేయాలి. ఏది ఏమైనప్పటికీ, వాస్తవ లాభ గణాంకాల ప్రకటన, తదుపరి లాభాల విషయంలో గత కొన్ని సంవత్స రాలుగా పదే పదే జాప్యం జరుగుతోందని, ఇటువంటి



జాప్యాల వల్ల విశ్వస నీయ, అంకితభా వంతో కూడిన శ్రామిక శక్తికి నిరుత్సాహపరిచే సంకేతాలను వెలువడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ ప్రముఖ ప్రభుత్వ రంగ బొగ్గు కంపెనీగా తన స్థానాన్ని కొనసాగించడంలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తుంటారనే విషయాన్ని యాజమాన్యం గుర్తించాలని కోరారు. ఆడిట్ చేయబడిన లాభాల గణాంకాల తక్షణమే ప్రకటించాలని, ప్రకటించిన లాభాల్లో 35 శాతం ఉద్యోగులకు ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లాభ-భాగస్వామ్యం అనేది కార్మికుల హక్కుగా మాత్రమే కాకుండా ఉత్పాదకత ధైర్యాన్ని పెంపొందించే బలమైన ప్రేరణ కారకం కావాలని చెప్పారు. సింగరేణి కంపెనీ తన శ్రామిక శక్తి యొక్క నిరంతర ప్రయత్నాలను గుర్తించాలని, వారి పట్ల నిబద్ధతతో గౌరవప్రదంగా వ్యవహరించాలని రియాజ్ అహ్మద్ సూచించారు. సింగరేణి కార్మికులకు వారి లాభాల వాటాను వీలైనంత త్వరగా అందజేయాలని ఆయన కోరారు.

## మంత్రిపై అభిమానం చాటిన కళాకారుడు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కార్వింగ్ కళాకారుడు శ్యామంతుల అనిల్ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిపై తనకున్న అభిమానాన్ని చాటాడు. ఇటీవల వివేక్ మంత్రి పదవి చేపట్టగా, కార్వింగ్ కళాకారుడు అనిల్ పుచ్చకాయపై మంత్రి వివేక్ ముఖ చిత్రాన్ని చిత్రీకరించి తన కళా ప్రతిభను చాటాడు. గురువారం అట్టి పుచ్చకాయను కాంగ్రెస్ నాయకులకు అందించారు. గతంలో అనిల్ అనేక నాయకుల ఫోటోలతో పాటు, దేవుళ్ళ ఫోటోలు, క్రీడాకారుల ఫోటోలు పుచ్చకాయపై కార్వింగ్ చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కార్యదర్శి గిరిధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు గంట బుచ్చ గౌడ్, పడిగల రవీందర్, గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రీ ప్రైమరీ తరగతులకు అధికారిక అనుమతి ఇవ్వాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర విద్యా శాఖచే జూన్ 11వ తేదీన వెలువడిన ఉత్తర్వుల ద్వారా కొన్ని జిల్లాలకు ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు అధికారికంగా అనుమతి ఇవ్వగ రాజన్న సిరిసిల్ల జిల్లాకు అనుమతికై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఈఓ కు వినతిపత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ జరుగుతున్నప్పటికీ మన జిల్లాకు కనీసం ఒక పాఠశాలకు అనుమతి ఇవ్వకపోడం బాధాకరమని,జిల్లాలో ఇప్పటికే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తూ ప్రాథమిక పాఠశాల బలోపేతం చేయుటకు విద్యార్థుల సంఖ్య పెంచుటకై ఉపాధ్యాయులు శాయశక్తులా కృషి చేస్తున్నారని, జిల్లాలోని అన్ని పాఠశాలలకు అధికారిక అనుమతి కొరకు రాష్ట్ర విద్యా శాఖకు డీఈవో ద్వారా ప్రతిపాదనలు పంపి అనుమతికై కృషి చేయవలసిం దిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన కోరడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పర్కాల రవిందర్, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు,జిల్లా కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు పాముల స్వామి పాల్గొన్నారు

## నారాయణరెడ్డికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రముఖ తెలుగు కవి రచయిత విమర్శకులు రాజకీయవేత్త డాక్టర్ సింగిరెడ్డి నారాయ ణ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి వేడుకలను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవనంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో జిల్లా ముద్దుబిడ్డ డాక్టర్ సి.నారాయ ణ రెడ్డి ఎనిమిదో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ తేజం,జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పించి అధికారికంగా జయంతి వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు.ఆయన జ్ఞాపకార్థం మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో అన్ని రంగులతో జిల్లా గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.మార్మూల గ్రామమైన హనుమాజీ పేటలో జన్మించిన సి.నారాయణరెడ్డి తన రచనలు,కవితలతో దేశంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని అన్నారు.ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరనిదని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గూడూరు ప్రవీణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభాల మల్లారెడ్డి,దార్ల సందీప్,గుండ్లపెల్లి పూర్ణచందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఆత్మీయ సభను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ఈనెల 19న జరిగే ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ పిలుపు నిచ్చారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ రాజకీయ పార్టీ కూడా వికలాంగుల సమాజాన్ని పట్టించుకోలేదని ఒక మానవతా దృక్పథంతో బడుగు బలహీన వర్గాల కోసం మందకృష్ణ మాదిగ ముందుకు వచ్చి వికలాంగుల హక్కుల కోసం ఉద్యమించాడని అన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలతో పోరాడి ప్రతినెల 6000 పెన్షన్ చేయించిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగని అన్నారు. అలాంటి మహానేతకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషదాయమన్నారు. ఈనెల 16న హైదరాబాద్ లో జరిగే ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జోగని తిరుపతి ,ఉపాధ్యక్షులు చెక్కపల్లి తలారి సురేష్, మెరుగు రాములు,చీర్లవంచ నరసయ్య,పెరుమాండ్ల సాయికుమార్,తాటిపల్లి దుర్గయ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా గద్దె భూమిపూజ కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం గురువారం నిర్వహించారు.ఆ నంతరం జెండా గద్దె భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నిర్మాణాలు, జెండా గద్దెలు పూర్తి చేసి, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలందరిని కలుపుకొని జూలై 7న గ్రామోత్సవంలా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్, జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి, జిల్లా సీనియర్ నాయకులు ఖానాపూర్ లక్ష్మణ్, మంగళి చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి రవి, ప్రధాన కార్యదర్శి బోడ్డు ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు బాబు, సురేష్, తైదల రాజయ్య, తైదల చంద్రయ్య, తైధుల శ్రీనివాస్, బాస్కర్, బోడ్డు ప్రభాకర్ (ధర్మారం), అక్కెనెపల్లి సురేష్, తాండ్రా ప్రతాప్, ఎనగందుల రాజు, మోహన్,తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు పథకము

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ ప్రభుత్వం మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకమును ప్రారంభించడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు జి రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. పథకములో చేరడానికి మరమగ్గాల, అనుబంద కార్మికులు అనగా డైయింగ్, డిజైనింగ్, వార్ఫింగ్, వైన్డింగ్, సైజింగ్, వైపని, బ్లీచింగ్, రోలింగ్ (గమ్మింగ్) కార్మికులు అర్హులని ఆయన వెల్లడించారు. రెండు సంవత్సరాల కాల పరిమితితో కూడిన ఈ పథకం ద్వారా ప్రతి నేత కార్మికుడు గరిష్టంగా 1200 రూపాయల వరకు లబ్ధి పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. త్రిప్టు పథకములో చేరడానికి జియో ట్యాగింగ్ చేయబడిన మరమగ్గాల పై పని చేయుచున్న మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికులు మాత్రమే అర్హులన్నారు. కార్మికుడు ప్రతి నెల తను పొందే కూలీలో 8 శాతం బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లయితే, ప్రభుత్వ వాటాగా 8 శాతం జమ చేస్తారని పేర్కొన్నారు. గరిష్ఠముగా మరమగ్గాల నేత కార్మికుడు 1200, అనుబంధ కార్మికుడు 800 వరకు పొదుపు చేసుకోవచ్చుని, ప్రభుత్వము కూడా అంతే మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని వివరించారు.24 నెలల తర్వాత లబ్దిదారులకు కార్మికుని వాటాతో పాటు ప్రభుత్వ వాటా వడ్డీతో కలిపి బ్యాంక్ ఖాతా నుండి డ్రా చేసుకోవడానికి అనుమతిస్తామని వెల్లడించారు.త్రిఫ్ట్ పథకములో చేరడానికి దరఖాస్తులను జూన్ 9 నుండి 19 లోగా కలెక్టరేట్‌లోని చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయం నందు సమర్పించాలని, మరింత సమాచారం కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

## బీడీ కార్మికుల వేతన సవరణ చట్టాన్ని అమలు పరచాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీడీ కార్మికులకు కనీస వేతన సవరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మెల్యేల,ఎంపీల,మంత్రుల వేతనాలు పెంచుకుంటున్నారె తప్ప కనీస వేతన జీవోను అమలు చేయడం లేదని ఆరోపించారు.కార్మికుల కు ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులో లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ ఆసుపత్రికి అప్గ్రేడ్ చేసి 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వేతనాల పెంచాలని, పెన్షన్ 2000 నుండి 5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు కష్టపడి సంపాదించిన పిఎఫ్ డబ్బులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి అవసరాలకు వాడుకుంటున్నారే తప్ప కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని శ్రీనివాస్ అన్నారు.బీడీ కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కొండల్ రెడ్డి,జిల్లా కన్వీనర్ పొన్న మేఘన,కోకన్వీనర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో మాలల సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రిగా జీ వివేక్ బాధ్యతలు స్వీకరించడం పట్ల గురువారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మానాడు నాయకులు సంబరాలు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాలల నాయకులు సొల్లు బాబు, ఎడ్ల విజయ్ కుమార్, యేముల పుష్పలత, సొల్లు సునిత, జూపాక మల్లేశ్వరి, కాండారి కృష్ణారావు, పసుల స్వామి,మధ్య సునందం,విజయభాస్కర్,పిట్టల రాజమౌళి,జూపాక శ్రీనివాస్, కోడెం నర్సింగారావు,పాక సతీష్,సొల్లు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

# జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో ప్రతిభ

**సూర్య కరీంనగర్**




విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని, వాటిలో పాల్గొనింపేలా ఆసక్తి కనబర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారు పలు విషయాల పట్ల పట్టు సాధించగలుగుతారని, సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలని చెప్పారు.ఇటీవలకాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు.రసగ్న, 9వ తరగతి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో బంగారు పతకం, హేమంత్ జాదవ్, 10వ తరగతి, కంప్యూటర్ ఒలంపియాడ్లో బంగారు పతకం, ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, యు. సాత్రివ్, 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, పి.నమన్విత, 10వ తరగతి, హింది ఒలంపియాడ్లో బంగారు పతకాలు, హవీష్ రెడ్డి, 6వ తరగతి,యం.శివేన్ రెడ్డి, 8వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు, ఎ.యశ్ చంద్ర, 9వ తరగతి, సోషల్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్, బి. తనమయి, 7వ తరగతి, నేషనల్ ఎస్సే ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్, ముగ్గా హాసిని, 10వ తరగతి, ఇంటర్నేషనల్ డ్రాయింగ్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్, ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓ చేతుల మీదుగా పుస్తకాలు, దుస్తులు పంపిణి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం వెదురుగట్ట ప్రాథమిక పాఠశాల,జడ్పి ఉన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి పి.మోహన్ సందర్శించారు.ఈ సందర్భంగా తరగతి గదులు, పరిసరాలు,వంట గదులు, సౌకర్యాలు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అందించిన పుస్తకాలు,దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు.సర్కార్ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం జ్యోతి,పిఎస్హెచ్ఎం డి.అశోక్ రెడ్డి,టీచర్లు పాల్గొన్నారు.

## పామాయిల్ పంటపై అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో బంగారు రైతు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా, మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాడిచెర్ల కొమురయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి. రషీద్ పాషాలు హాజరై పామాయిల్ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్డ్ డ్రాప్ కంపనీ వారి ఆధ్వర్యంలో లోహియా కంపనీ వారి సౌజన్యంతో పామాయిల్ తోటల సాగు కోసం రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అనగా అంతర పంటలకి గాను ఎకరకి రూ. 4,200 ఆర్థిక సహాయాన్ని అందింస్తున్న విషయాన్ని తెలియజేస్తూ పండించిన పంటను కూడా కంపనీ వారే మార్కెటింగ్ చేసే బాధ్యత తీసుకొని పంటను కొనేందుగాను గ్యారంటీ కార్డుని అందిస్తుందని తెలిపారు. గ్రామంలో ఆయిల్ ఫామ్ పంటను పండిస్తున్న నేటి సన్మాన గ్రహీతలు గుడిపాటి శివరెడ్డి, నందికొండ మల్లారెడ్డి, మాధవ రెడ్డి లను అభినందిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని అత్యధికంగా రైతులు ఈ పామాయిల్ పంటలను పండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోహియా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ పట్నాయక్, నిర్వాహకులు భరత్, హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, వేణు, రైతులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా పాఠశాల పునఃప్రారంభ స్వాగత సభ

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఘనంగా పునఃప్రారంభ సమావేశాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో పారమిత విద్యాసంస్థల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది.పాఠశాల పునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించి విద్య యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉత్సాహపరిచే ఆటలు, పాటలు, నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, కొత్త విద్యా సంవత్సర నిర్ణయాలు విద్యార్థులకు వివరించారు. ఈ పునఃప్రారంభోత్సవం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు నూతన విద్యాసంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్,సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట

**సూర్య కరీంనగర్**



ఐసిడిఎస్, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ నుండి టీఎన్జీవో భవన్ వరకు విద్య వాహిని వాహనం ద్వారా ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ సేవలకు సంబందించిన బ్రోచర్స్ పంపిణి చేసారు. అనంతరంటీఎన్జీవో భవన్ లో అంగన్వాడీ టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ తేదీ 10.06.2025 నుండి 17.06.2025 వరకు ఈ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ప్రతి అంగన్వాడీ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో నమోదు అయ్యేలా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.సీడీపీఓ సబిత మాట్లాడుతూ ప్రైవేట్ కాన్వెంట్లకు దీటుగా అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నామని, పోషకాహారం ఇవ్వడంతో పాటు ఆరోగ్యం పైన దృష్టి పెడతామని తెలిపారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళిక ప్రకారం ఈ నెల 17 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ బాట నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి అంగన్వాడీలో ప్రీ స్కూల్ పిల్లల నమోదు పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి. సెక్రటరీ లక్ష్మణరావు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## గణేష్ నగర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో గల గణేష్ నగర్‌లో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనిలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ చేశారు.వర్షాల వలన వరదనీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి చేరకుండా, మురికి కాలువలలో పేరుకుపోయిన సిల్టును, మట్టిని తొలగించారు. రోడ్లపై వాహ నాలకు అడ్డుగా వేసిన మొరం, ఇసుక కుప్పలను జెసిబిలతో తొలగించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సి పల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి.సాంబ రాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగేశ్వరి యంత్ర కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**




స్థానిక వాగేశ్వరి యంత్ర కళాశాలలో తేదీ 12-06-2025 గురువారం రోజున బీటెక్ సిఎస్ఈ, సిఎస్ఈ (DATASCIENCE) రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు NAVOT-SAHA అనే పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రస్తుతం AI సాంకేతికతో వైద్య విద్యారంగంలో పెను మార్పులు వస్తున్నాయి అన్నారు. అంతేకాకుండా వేగంలో,మేధస్సులో వచ్చే రెండేళ్లలో మానవాళిని అధిగమిస్తుంది అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మెంబర్స్ ఆఫ్ ది సొసైటీ విశ్వనాథ్



వినోద్, సిహెచ్. ప్రకాష్ రెడ్డి, ఆశిష్ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎస్సి విభాగపతి డాక్టర్ ఎన్.చంద్రమౌళి,వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**సూర్య కరీంనగర్**



డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం రోజున బొమ్మకల్ డివిజన్‌కు చెందిన ఎడెల్లి హనుమయ్య, గన్ను భారతి, గుంటూరు పల్లెకు చెందిన మాదాసు లస్మమ్మ, బొమ్మకల్ కృష్ణ నగర్‌కు చెందిన తోడేంగల ఐలయ్య, తోడేంగల లక్ష్మిలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. నేటి రోజు వరకు163 మెంబర్స్‌కి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. వారికి పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**- మాజీ సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువచ్చి ప్రవేట్ విద్యాసంస్థల్లో మార్పులు తీసుకురావాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేయాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా నిబంధనలకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం వీటిపై చర్యల దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన చొప్పదండి ఎమ్మెల్యే

## - తన సొంత వాహనాన్ని బడిబాట విద్యా వాహిని ప్రచార రథంగా మార్చిన ఎమ్మెల్యే

## - గంగాధర మండలం మల్లాపూర్ లో విద్యాశాఖ అధికారులకు వాహనాన్ని అప్పగించిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తన సొంత వాహనాన్ని బడిబాట విద్యా వాహిని వాహనంగా మార్చాలని నిర్ణయించారు. తన ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చి తన సొంత వాహనాన్ని విద్యా వాహిని వాహనంగా మార్చి బడిబాట ప్రచార కార్యక్రమంలో ఉపయోగించేలా చేశారు. గురువారం గంగాధర మండలం మల్లాపూర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వాహనాన్ని విద్యాశాఖ అధికారులకు అందజేశారు.




తెలంగాణ రాష్ట్రంలోని ఎవ్వరు చేయని విధంగా ఆలోచన చేసే, తన సొంత వాహనాన్ని విద్యా వాహిని కి అందజేసి తన గొప్పదనాన్ని చాటుకున్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను మళ్లించే విధంగా కుట్రలు జరిగాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద మధ్యతరగతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం పనిచేస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రావు, పాఠశాల హెచ్ఎం అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చన్న,పడితపల్లి కిషన్,కోల ప్రభాకర్,కొలిపాక స్వామి, సీనియర్ నాయకులు సత్తు కనకయ్య, గంగాధర సుదర్శన్ ,గునుకొండ బాబు, వేముల అంజి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, కర్ర బాపురెడ్డి,గరిగంటి కరుణాకర్, మంత్రి మహేందర్, పెంచాల చందు,పానుగంటి సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి.

## - విద్యార్థులే ట్రాఫిక్ భద్రత వారియర్స్ - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల:**

ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చుఅనే ఉద్దేశంతో లి“పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత” అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ “పిల్లలు మన భవిష్యత్తు. వారికి ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో లి“పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత”లి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం, విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం, విద్యార్థులను వారి ఇంట్లో, సమా జంలో “ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా ” మారేం దుకు ప్రోత్సహించడం, పోలీసు, విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరిం చారు. దీని ద్వార నేటి నుండి ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకి పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే



ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నా రు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ యొక్క ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని ఈ యొక్క ప్రమాదవ ాలన నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారిం చడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఐటికోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్

## - కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం గురువారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంక్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులతోపాటు కోర్టుకు రాని మొదలగు కేసులను కూడా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు గత నెల 21వ తేదీన గౌరవ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. శివకుమార్‌తో సమావేశమై రాజీపడే కేసులను కోర్టుల వారీగా పరిష్కరించాలని కోరామని పోలీస్ కమిషనర్ వివరించారు. అదేవిధంగా కోర్టు ఆవరణలోని మీటింగ్ హాలులో సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెక్రటరీ శ్రీ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో కమిషనరేట్‌లోని పోలీస్ స్టేషన్ల ఎస్. హెచ్. ఓ. లతో సమన్వయ సమావేశం కూడా నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉండి, రాజీపడుటకు వీలున్న కేసులను గుర్తించి, చర్చించామని తెలిపారు. రాజీ పడేందుకు



అవకాశం వున్న కేసుల్లో వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించబడేలా పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించామన్నారు. ఈ లోక్ అదాలత్‌లో తమ కేసులు రాజీ చేసుకోవాలంటే కక్షిదారులు సంబంధిత పోలీసులను కానీ, న్యాయ సేవ అధికార సంస్థలను కానీ సంప్రదించి రాజీ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి భక్తులు గత 15 రోజులుగా సమర్పించిన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు రూ. 86,85,307 రూపాయలు, బంగారం 83 గ్రాములు, వెండి 05 కిలోల 500 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ వెల్లడించారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఈ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ

**సూర్య కరీంనగర్**



అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస ్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువ ుకునే వెసుల ుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటిం టిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న స్వంత ఇంటి కల

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, వేములవాడ**

ఇందిరమ్మ రాజ్యంలో స్వంత ఇంటి కల నెరవేరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ వెల్ఫర్ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ,సీసీ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.. మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# రాగంపేటలో రికార్డు స్థాయిలో 459 భూ సమస్యలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట రెవెన్యూ గ్రామంలో గురువారం తహసీల్దార్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించగా 459 దరఖాస్తులు వచ్చాయి. ఇది జిల్లాలోనే రికార్డ్ కాగా రైతుల మొత్తం సంఖ్య 1050 అయితే అందులో 459 మంది రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ భూభారతిలో దరఖాస్తులు చేయడం గమనార్హం. దరఖాస్తులు ఇచ్చిన రైతుల సంఖ్యనే 43% ఉండగా స్థానికంగా లేనివారు, భూభారతి




సదస్సుపై అవగాహన లేక సదస్సులో పాల్గొనని రైతులు మరో 20 శాతం వరకు ఉంటారని అంటే 63% మంది రైతులు భూ రికార్డులకు సంబంధించి సమస్యలతో సతమతమవుతున్నారని అర్థం.అయితే గత ప్రభుత్వాలు రైతుల పట్ల భూ పరిపాలన పట్ల ఎంత శ్రద్ధ చూపించాయో అర్థం చేసుకోవచ్చని బిజెపి కిషన్ మోర్చా నాయకులు స్థానిక మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి విమర్శించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ చాలా కాలంగా భూ సమస్యలు పరిష్కారించక పోవడంతో పెద్ద ఎత్తున పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం భూ భారతి చట్టంలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.

## పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సూర్య, వీణవంక**



ఈనెల 15వ తేది ఆదివారం తెలంగాణ ఉద్యమ కవి, గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ కాంగ్రెస్ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కళాభారతిలో జరిగే పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ ఉద్యమంలో తమ మాట, పాట, ఆటతో ఎంతో కృషి చేసిన కళాకారులందరూ తమ కుటుంబాలను వదిలిపెట్టి, జీవితాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని, చాలా మంది కళాకారులు నిరుద్యోగులుగా మిగిలిపోయి పూటగడవని పరిస్థితిలో ఉన్నారని సమ్మన్న అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా కళాకారులను మరిచిపోయి వారికి అన్యాయం చేశారని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా మిగిలిపోయిన మిగతా కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని వేడుకుంటూ కళాభారతి కరీంనగర్ లో తలపెట్టిన పాటల పల్లకిలో 12 గంటల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ కళాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీను, మారముల్ల ప్రభు, కొలిపాక రామస్వామి, గోనెల పెద్దులు, పూదరి రమేష్, దాసారపు సమ్మయ్య, అంబాల మధునయ్య, దాసారపు చంద్రమౌళి, రాజేష్, దాసారపు రాజు, మారముల్ల కిరణ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే ఉపసంహరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పేద విద్యార్థులపై భారంపడే విధంగా బస్ పాస్ చార్జీలు 20 శాతం నుండి 50% పెంచడం అన్యాయమని వెంటనే పెంచిన బస్సు చార్జీలు ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆర్టీసీ బస్టాండ్ రీజనల్ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ నెలకు 400 ఉన్న పాస్ 600కు, మూడు నెలల ప్యాకేజీని రూ:1200 నుండి1800 లకు పెంచుతూ పేద మధ్యతరగతి విద్యార్థులపై భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా బస్ చార్జీలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. స్కాలర్షిప్లు రాక విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుబారం పడుతున్నప్పటికీ మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్టు ఆర్టీసీ బస్ చార్జీలు పెంచి మరింత భారము మోపిందన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెంచిన బస్సు చార్జీలు రద్దు చేసే వరకు దశలవారీగా ఆందోళన, పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు జీ తిరుపతి నాయక్, పుల్లెల మల్లయ్య, వినయ్ సాగర్, నాయకులు ఏ రాజయ్య, జక్కుల రమేష్ యాదవ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**- కేటీఆర్ తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి.**

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట**

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కల్వకుంట్ల కుటుంబ దోపిడీ బహిర్గతం అవుతున్న వేళ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్,గడిచిన పదేళ్ల కాలంలో అధికారం అడ్డుపెట్టుకొని నీళ్లు నిధులు నియామకాలు అన్నింటిలో కల్వకుంట్ల కుటుంబ రాబందులు ఆర్థిక విధ్వంసం సృష్టించి తెలంగాణని దోచుకొని దాచుకొని, కేటీఆర్ తన చిల్లర చేష్టలు ఫోన్ టాపింగ్, డ్రగ్స్ తో ఎన్నో కుటుంబాలని చిన్నాభిన్నం చేసి తెలంగాణ పరువుని మంట కలిపిన మీ గడీల పాలనను దించి నాలుగు కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై మతిస్థిమితం కోల్పోయి బలుపెక్కి మాట్లాడితే భౌతికంగా కూడా నీ బలుపు అనచడానికి కూడా తెలంగాణ యువత సిద్ధంగా ఉంది అని అన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన జస్టిస్ పిసి ఘోస్ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై న్యాయ విచారణ జరుగుతున్న సమయంలో కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై మాట్లాడిన తీరు, న్యాయ వ్యవస్థను రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకే ఇంత భయపడిపోతే ఫోన్ టాపింగ్, ఫార్ములా ఈ రేసింగ్ కేసు ,పేపర్లు లీకేజి కేసు , డ్రగ్స్ కేసు, ధరణి భూమాఫియా, ఔటర్ రింగ్ రోడ్ లీజు వ్యవహారం చాలా ఎదుర్కోవాల్సి ఉంటుంది ఇప్పుడే అంత తొందర పడకండి, అధికారం కోల్పోయిన తర్వాతకి రోజురోజుకీ మతిస్థిమితం కోల్పోతున్నట్టు పరిస్థితి కేటీఆర్ ది... విచారణలో ఎక్కడ దొరికిపోతామో అనే భయం, ఆందోళన కేటీఆర్ మాటలో కనిపించింది అని అన్నారు.

## సాయిబాబా ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఉదయం 4.30గంటల నుండే ప్రత్యేక పూజలు, పల్లకీసేవా, అభిషేకాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా ఆలయ కమిటి నిర్వహించింది.భక్తులు దర్శనానికి పోటేత్తారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, నిర్వాహకులు దండే లింగన్న, దూస రాము, కొత్తపల్లి లక్ష్మణ్, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో చదివించండి

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ రూరల్ చర్లబుత్కూర్ యుపిఎస్ స్కూల్ మ్యాథ్స్ సబ్జెక్ట్ బోధించే టీచర్ గ్రామస్తులకు , తోటి టీచర్లకు స్ఫూర్తిదాయకంగా ఉండాలనే ఉద్దేశంతో తమ పిల్లలను దాసరి అమూల్య సిక్స్ క్లాస్ దాసరి సాయి మోక్షిత్ ఫోర్త్ క్లాస్ యుపిఎస్ చర్ల బూత్కూర్ పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో హెచ్ఎం భారతి స్కూల్ టీచర్స్ అందరూ పాల్గొని పిల్లలకు నూతన అడ్మిషన్ చేర్పించారు.తోటి ఉద్యోగులకు గ్రామస్తులకు ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించినట్టు స్రవంతి తెలిపారు. ప్రైవేటు పాఠశాలలతో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని వసతులు చదువు బాగా నేర్పుతారని తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి

**- ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని, పేదలకు లబ్ధి కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్, జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు, రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఇళ్లు రానివారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని, ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా సమ్మన్న

**సూర్య, వీణవంక**



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు అందజేశారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకి, రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘుకి ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకునికి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుఖాషి యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం వారి నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు,పుస్తకాల పంపిణీ

**సూర్య-మానకొండూర్**

మానకొండూర్ బాలుర పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనా చారి చేతుల మీదుగా యూనిఫామ్ లు నోటుబుక్కులు,పాఠ్యపుస్తకాలను గురువారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనా చారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందని, పాఠశాల తెరిచిన రోజునే అందిస్తున్నామన్నారు. పాఠశాలకు మొదటి రోజు కావడంతో విద్యార్థులకు తీపి పంపిణీ చేసి, టపాసులు కాల్చి స్వాగతం పలికి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని

# గరుడ వాహనంపై శ్రీవారు

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కోవెలలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కోవెల నుండి గరుడ పెరు మాళ్ వాహనంపై శ్రీవారు పురవీధుల గుండా కోవెల నుండి ప్రారంభమై వేణుగోపాలస్వామి ఆలయం వరకు బయలుదేరగా మహిళా మణులు మంగళ హార తులతో భక్తులు స్వాగతం పలికి హరి నామ స్మరణతో భక్తులు సేవ ముందు కొనసాగారు, వేణుగోపాలస్వామి కోవెల వరకు గ వాహనసేవ భక్తులకు దర్శనమిస్తూ తిరువీధుల గుండా వెళ్లి తిరిగి కోవెలకు గరుడ వాహన సేవ చేరుకున్నది, ఈ కార్యక్రమంలో గరుడ వాహన సేవలో పాల్గొన్న కైంకర్య దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతినెల పౌర్ణమి రోజున గరుడ వాహన సేవ పురవీధుల గుండా తిరుగనుందని తిరుపతిలో ఏ



విధంగా నైతే పౌర్ణమి రోజున శ్రీవారి దర్శనం ఇస్తారని మన కోరుట్లలో కూడా అదేవిధంగా గరుడ వాహనం పై శ్రీవారు కోరుట్ల పుర వాసులకు అలాంటి మహాభాగ్యం కలిగిందని భక్తులు ఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని వినియోగించుకొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇతిరాజ్యం నరసయ్య, ధర్మకర్తలు నీ శ్రీనివాస్, కటకం, దివాకర్, గొడికె రాములు, కోట గంగాధర్, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, ఈవో విక్రం, జేఎ పెడివెలినరసయ్య, ఆండాళ్ గోష్టి, శ్రీ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు ఆలయ అర్చకులు వీర్ నంది నరసింహాచారి, సహార్చకులు దప్పూరి శ్రీనివాస చారి, బీర్నంద్ని శ్రీనివాస చారి, కలకుంట్ల నరసింహమూర్తి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వితన దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని తాటిపల్లి మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి, V.భాస్కర్ మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించారు. అలాగే విత్తన విక్రమ నిల్వల రికార్డులను తనిఖీలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా విత్తన రసీదులను ఇవ్వాలని హెచ్చరించారు. ఎరువులను ఈ పాస్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలని అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో N.కారుణ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పునః ప్రారంభం

**సూర్య పెగడపల్లి**



విద్యార్థులకు వేసవి సెలవులు ముగియడంతో గురువారం మండలం కేంద్రంతోపాటు, బతకపల్లి నామాపూర్, నందగిరి పలు ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభించారు. పాఠశాలల ప్రారంభంలో భాగంగా ఉపాధ్యాయులు, బడులను శుభ్రపరచి మామిడి తోరణాలు, బెలూన్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. విద్యార్థులకు తిలకం దిద్ది, పువ్వులు చల్లి, కరచాలనం చేస్తూ స్వాగతం పలికారు. నామాపూర్ లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. నందగిరి ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సులోచన, ఉపాధ్యాయులు లలిత, లచ్చయ్య, మాధవి, శంకరయ్య, చాట్ల వెంకటేశం, శ్రావణకుమార్,జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజూభార్గవి, రమేష్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు,ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన ఎంఇఓ


**సూర్య కోరుట్ల రూరల్**



మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్‌లో పాఠశాల పునఃప్రారం భం సందర్భంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మరియు రాత పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ ఈరోజు పాఠశాల ప్రారంభం ఆహ్లాదకర వాతావర ణంలో జరిగింది, పీటిఎం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యా ర్థినీ విద్యార్థులకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు ఇస్తున్నాము అని వాటిని విద్యార్థులు వినియోగించుకొని శ్రద్ధగా విద్యను అభ్యసించి మును ముందు ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని మండల విద్యాధికారి గంగుల నరేషం విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, ఐకెపి, ఏపిఎం, శంకర్, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, ఐకెపి వివోలు విఓఏలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, జనార్ధన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగో పాల్, నగేష్ మరియు రజనిలు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సినారేకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రెడ్డి సామాజిక ముద్దుబిడ్డ, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి ఎనిమిదో వర్ధంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రముఖ కవి రచయిత తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ సినారె,ప్రముఖ వైద్యులు డాక్టర్ బొమ్మిరెడ్డి వర్ధంతి వేడుకలను సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ మండలం హనుమాజీపేటలో నిరుపేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ సినారె తన మేధస్సుతో అనేక కవితలు రాసి దేశస్థాయిలో మంచి గుర్తింపు పొందాడని అన్నారు. జ్ఞానపీఠ అవార్డు పొందిన ఏకైక తెలంగాణ వ్యక్తి డాక్టర్ సి.నారాయణ రెడ్డి అని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అనేకమంది నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించి అందరి మండల పొందిన డాక్టర్ భూమిరెడ్డి మరణం మన అందరికీ లోటని అన్నారు. ఆయనకు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం తరఫున నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎగ్గుమామిడి కృష్ణారెడ్డి,జిల్లా కోర్ కమిటీ సభ్యులు బాణాపురం రంగారెడ్డి,గుల్లపల్లి నరసింహారెడ్డి, కూతురు వెంకట్ రెడ్డి,కోశాధికారి-ఏడమల హనుమంత రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ -కరెడ్ల మల్లారెడ్డి,తంగళ్ళపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఏసిరెడ్డి రామిరెడ్డి,రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కుంభాల మల్లారెడ్డి,ఉప్పల లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి ముత్యం రెడ్డిలు పాల్గొని సినారెకు నివాళులు అర్పించారు.

## విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి

**- ఏబీవీపీ నాయకుల డిమాండ్**

**సూర్య మెట్‌పల్లి**



బస్ పాస్ ఛార్జీలను పెంచుతున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్‌పల్లి శాఖ నాయకులు బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్ళీ చార్జీలను పెంచాలని నిర్ణయం తీసుకోవడం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే అన్నారు. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్ లు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడ బస్ లు నడపడం చేత కానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవ్వడం సిగ్గుచేటని. చార్జీల పెంపును విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలో ఉధృతం చేస్తామని వినతి పత్రంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మంగళపెల్లి మారుతి,కార్యకర్తలు: అరె సాయికుమార్, మున్నా,సూర్య,వెంకీ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ వికటించి మహిళ మృతి

**- ఆసుపత్రి ఎదుట గ్రామస్థుల ఆందోళన**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో పాత బస్ స్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం గర్భ సంచి ఆపరేషన్ వికటించి ఓ మహిళ మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆసుపత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండలం పోచంపేట గ్రామానికి చెందిన అయిత గంగాధర్ భార్య రాజవ్వ దంపతులకు సంతానం కలుగక పోవడంతో జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు చేపించుకున్నారు. రాజవ్వ గర్భ సంచికి గడ్డలు ఉన్నాయని, వాటిని సర్జరీ చేసి తొలగిస్తే సంతానం అవుతుందని, ఇందుకు గాను రూ 50,000 ఖర్చు అవుతుందని వైద్యురాలు చెప్పినట్టు గ్రామస్థులు తెలిపారు. వైద్యురాలి సూచన మేరకు గురువారం ఆపరేషన్ చేపించుకోగా ఆపరేషన్ వికటించి రాజవ్వ మృతి చెందింది. అయితే వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా రాజవ్వ మృతి చెందిందని ఆరోపిస్తూ గ్రామస్థులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యురాలిపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ఠాపన

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరయ్య,గోవర్ధన ప్రసాద్,ఉపాధ్యాయులు రమాదేవి, లక్ష్మీనారాయణ, వసంత,సుభాష్,గంగాధర్,భాస్కర్, బెంజిమెన్ రీమ్లహాసన్, జ్యోతి, విష్ణు, వేణు,గంప శ్రీనివాస్,గంగారెడ్డి,గోపాల్ కిషన్,చంద్ర శేఖర్ శర్మ,సునంద పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం మైతాపూర్,రామాజి పేట్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా



ప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా మోసినోళ్లు పదవులకు అర్హులు కారా

## - దుద్దిళ్ల శ్రీనుబాబు ఏనాడైన ప్రజల కోసం పోరాటం చేసిండా

## - దుద్దిళ్ల కుటుంబానికి పదవులు వస్తే సంబరాలా - బానిసలుగా ఎన్నాళ్లుంటరో ఆలోచన చేయాలే

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

సూర్య మంథని



మంథని నియోజకవర్గంలో తరతరా లుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాదా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గురువారం మంథనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకుని ఈనాటి వరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోని ఏ సామాజిక వర్గ నాయకుడికి సరైన పదవి, గౌరవం ఇవ్వలేదన్నారు. గతంలో పీసీసీ సభ్యుడిగా శ్రీధర్‌బాబుతో పాటు మాజీ ఎంపీపీ బొల్లంకొండ కిష్టయ్యను నియమించారని, కానీ ఆయన ఇప్పటి వరకు ఈ సమాజానికి ఎవరో తెలియని దుస్థితి ఇక్కడ నెలకొందన్నారు. పీసీసీ మెంబర్ అయినా ఆయన ఫోటో ఏనాడు పెట్టలేదని, సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. కానీ దుద్దిళ్ల కుటుంబంలో ఎవరికి పదవులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని, ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలు ఈనాడు దుద్దిళ్ల శ్రీనుబాబు వరకు అదే దోరణిలో పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు. దుద్దిళ్ల శ్రీను ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిండా, కనీసం ధర్నాలు రాస్తా రోకోలో పాల్గొన్నడా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రజా సేవ చేయని దుద్దిళ్ల శ్రీనుకు పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించలేదన్నారు. గత ఎన్నికల సమయంలో వాళ్లకు పదవులు అవసరం ఉండి బొడ్డు మల్లయ్య అనే నాయకుడికి రాష్ట్ర కమిటీలో ఓ పదవి ఇచ్చారని, మళ్లీ అధికారంలోకి వచ్చాక కనీసం ఆయన ఊసే ఎత్తలేదన్నారు. 17నెలల తర్వాత అంగులోతు సుగుణను గుర్తించి రాష్ట్ర మహిళాఉపాధ్యక్షురాలిగా నియమించారని ఆయన అన్నారు. ఈ పదవులు కేవలం జెండాలు మోయడం, దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేయడం తప్ప మరోదానికి ఉపయోగం ఉండదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదని, పక్కనే ఉన్న పెద్దపల్లి, రామగుండం, భూపాలపల్లిలాంటి నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీలు, దేవస్థాన కమిటీలు నియామకం అయ్యాయని, కానీ మంథనిలోమాత్రం మార్కెట్ కమిటిని మంథని ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ తమ జీవితాలను అర్పించే వాళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి అర్హులు ఎంతో మంది ఉన్నారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లయ్య, మహాదేవ్‌పూర్‌లో వామన్‌రావు, రామగిరికి చెందిన వనం రాంచందర్‌రావు, కమాన్‌పూర్‌లో కోలేటి నాగభూషణం, కోలేటి మారుతి, కాటారంలో నవీన్‌రావు, దామోరకుంట నుంచి శంకర్‌గౌడ్, మహదేవ్‌పూర్ లోకాంగ్రెస్ పార్టీకి తన జీవితన్నే అంకితం చేసిన కోట రాజబాపు, మంథనిలో అజీంఖాన్, నూకల బానయ్య, వల్లెంకుంటలో కొండ రాజమ్మలాంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారని ఆయన వివరించారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వరని, పదవుల్లో మాత్రం దుద్దిళ్ల కుటుంబ సభ్యులే ఉండాలన్నదే ఇక్కడ జరుగుతుందన్నారు. దుద్దిల్ల శ్రీను తర్వాత మంత్రి కుమారుడిని తీసుకు వస్తారని ఆయన అన్నారు. ఇక అన్న, తమ్ముడు, కొడుకులకే పదవులు ఉంటాయని, పార్టీ శ్రేణులు మాత్రం జెండాలు మోయడం, ఆ కుటుంబానికి సేవ చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు అగ్రవర్ణాల నాయకులు సైతం ఆలోచన చేయాలని, అభివృద్ధిలో సేవలో ఎక్కడ ఉన్నామని ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రవ ంలో మంథని నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.

## - ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.

## - గడిచిన ఐదు నెలల్లో 3200 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

సూర్య జగిత్యాల



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే జైలు శిక్ష తప్పదని, ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్ చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన ఐదు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు 5 రోజులు, ఇద్దరికి 4 రోజులు నలుగురికి 2 రోజులు , ఒక్కరికీ వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-%××% కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా భారీ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి

## - కార్పొరేట్ ఓసీపీల జనరల్ మేనేజర్ డి.వి.సూర్యనారాయణరాజు

సూర్య, సెంటినరీ కాలనీ



బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా భారీ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని కార్పొరేట్ ఓసీపీల జనరల్ మేనేజర్ డి.వి.సూర్యనారాయణ రాజు అన్నారు. ఆర్జీ-3 ఏరియా జిఎం కార్యాలయంలో ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు, రామగుండం-1,2,3 ఏరియా ఇంజనీర్లు, మూడు ఏరియాలలోని వివిధ గనుల ప్రాజెక్ట్ ఇంజనీర్లతో కార్పొరేట్ ఉపరితల గనుల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.సూర్యనారాయణరాజు, ఏరియా జిఎం కొలిపాక నాగేశ్వరరావు తో కలిసి కాస్ట్ క్యాప్, డిపో అగ్రిమెంట్లు, భారీ యంత్రాల పని తీరు, యంత్రాల విడిభాగాలు, మరమ్మతులు లాంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటంకాలు కలగకుండా భారీ యంత్రాలను అందుబాటులో ఉంచాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని, విడిభాగాలను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. భారీ యంత్రాల నిర్వహణకు, మరమ్మతులకు సంబంధించి ఎల్ అండ్ టి కంపెనీ సర్వీస్ ఇంజనీర్లు సకాలంలో స్పందించే విధంగా చూడాలని ఆ కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు బాలభాస్కర్, రవిచంద్రన్, ఆర్జీ-1,2,3 ఏరియా ఇంజనీర్లు డి.వి.రావు, ఎం.నరసింహారావు, వై.విజయశేఖరబాబు, వివిధ గనుల ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కిట్స్‌లో వీడ్కోలు సమావేశం

సూర్య, హుజురాబాద్ రూరల్




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ ఉద్యోగ సాధనలో ప్రతి విద్యార్థికి అపార అవకాశాలు ఉంటాయని, విద్యార్థికి ప్రయోగాత్మ నైపుణ్యము కావాలని అన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరియైన అభ్యర్థులు దొరకక కొన్ని ఉద్యోగాలు చాలా రోజుల వరకు ఖాళీగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు యూనివర్సిటి సిలబస్ ప్రకారం చదివిన విషయాలలో మాత్రమే పరిజ్ఞానంను కలిగి ఉండకుండా పరిశ్రమలకు అవసరమైన అదనపు విషయాలను నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు తమను పెంచి పోషించిన తల్లిదండ్రులకు, విద్యా బోధించిన అధ్యాపకులకు కృతజ్ఞతా భావంతో ఉండి వారి ఆశీస్సులను పొందాలని అన్నారు. కళాశాల రిజిస్టర్ హ్యూమానిటీస్, సైన్స్ అధిపతి డాక్టర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి చదువు ముగించుకొని సమాజంలోకి అడుగుపెట్టే సందర్భంలో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్, డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్నప్పుడు నేర్చుకున్న విషయాలను ఉద్యోగం చేస్తున్నప్పుడు ఉపయోగించి తాము చేస్తున్న పనిలో నిష్ణాతులు కావాలని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాది పతి డాక్టర్ కే. రవీంద్రబాబు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు వివిధ రూపాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంను బోధించామని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ సివిల్ విభాగంలో విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉద్యోగాలు ఉంటాయని, వివిధ రకాల ప్రాజెక్టులు వివిధ రకాల నిర్మాణాలు సమాజంలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయని, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సివి ఇంజనీరింగ్ డిజైన్లలో, ఫీల్డ్ వర్క్ లో ఉద్యోగాలు సంపాదించగలరని అన్నారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అధిపతి డీన్ డాక్టర్ యోగేష్ పుండలిక్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్ ను సరఫరా చేయుటకు లెక్కలేనన్ని ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో పర్యావరణ హిత దిశగా ముందడుగు

## - సింగరేణిలో నేచురల్ గ్యాస్ వినియోగంపై ఎంఎన్‌జిఎల్ అధ్యయనం

## - ఆర్జీ-2 ఏరియాలో పర్యావరణ హిత సహజ వాయువుల వినియోగం పై అధ్యయన కమిటీ సందర్శన

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో డీజిల్, పెట్రోల్ వంటి పారంపర్య ఇంధనాల వినియె ాగాన్ని తగ్గించి, పర్యావరణానికి మిత్రమైన నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చురుకుగా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఏంఎన్ జిఎల్ ) సంస్థ ప్రతినిధులు ఆర్జీ-2 ఏరియా ను పరిశీలన చేయడానికి వచ్చారు. ఈ కార్యక్రమములో కార్పొరేట్ జిఎం (ఇ %ฉ%ఏం) ఓసిపిలు డివిఎస్ఎస్ఎన్ రాజు, అధ్యయన కమిటీ ఎంఎన్‌జిఎల్ డైరెక్టర్ మేజర్ శంకర్ కరాజాగీ, సీని యర్ వైస్ ప్రెసిడెంట్ (ప్రాజెక్ట్స్ %ฉ% ప్లానింగ్) ఎస్.కె సింగ్, వారి బృందం పాల్గొన్నారు. ఎంఎన్‌జిఎల్ బృందం ముందుగా ఆర్జీ-2 ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంధన వినియోగ పద్ధతులు, వాహనాల ప్రాసెస్, పరికరాల పనితీరు, పర్యావరణ హిత చర్యలు వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకొని, ఓసీపీ-3 వ్యూ పాయింట్ ద్వారా స్థల పరిశీలన మరియు క్వారీ లోనికి వెళ్ళి పని స్థలాలను పరిశీలించారు. నేచురల్ గ్యాస్ వాడకం సాధ్యాసాధ్యాలపై ఈ బృందం సమగ్రంగా అధ్యయనం చేస్తుంది. ఈ విధానం ద్వారా సంస్థలో కాలుష్యాన్ని తగ్గించడం తో పాటు, ఆర్థికంగా కూడా మేలైన ఫలితాలు సాధించగలమన్న ఆశాభావాన్ని కార్పొరేట్ జిఎం (ఇ %ฉ%ఏం) ఓసిపిలు డివిఎస్ఎస్ఎన్ రాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ జీవి రాజాజీ, షావేల్ సెక్షన్ ఇంచార్జ్ టి.జనార్ధన్, ఎల్%ฉ% టి మరియు కమీన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్ టి ఇ చట్టం ను అమలు చేయాలి

## - బి ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఇంఛార్జి వర్ధన్

సూర్య - కథలాపూర్



రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్ టి ఇ) చట్టం ను పకడ్బందీగా అమలు చేయాలని గురువారం ఎం ఈ వో శ్రీనివాస్ కు బిఎస్ ఎఫ్ ఐ ఇంఛార్జి నల్ల వర్ధన్ వినతి పత్రం అందజేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ టి ఇ లో అన్ని చట్టాలను అమలు చేయాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్య సంస్థలలో బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం లను స్కూల్ యాజమాన్యం చూచించే చోటే కొనాలన్నా నిబంధనలను అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ ఐ జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్రోళ్ళ వీనిత్, గ్రేటర్ హైదరాబాద్ హాస్టల్స్ ప్రెసిడెంట్ మొలిగే శ్రీశాంత్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ (ం) పాఠశాల ఉపాధ్యాయుడు

**సూర్య జూలపల్లి**

ఇటీవల ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న క్రమంలో ఓ సామాన్య పౌరుడు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తు మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తూ మేం నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రచారం చేయడం ఏంటి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చేర్చరు మీకు నమ్మకం లేదా అని ఓచోట నిలదీసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం ప్రజలందరికీ విధితమే. సోషల్ మీడియాలో చూసిన అనంతరం చలించిపోయారో ఏమో ఓ ఉపాధ్యాయుడు తాను విద్యబోధన చేస్తున్న పాఠశాలలో తన ఇద్దరు కుమారులను అడ్మిషన్ చేసి తోటి ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా




నిలిచాడు. వివరాలలోకి వెళ్తే పెద్దాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సుంకె.రాజు వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి ప్రారంభ మైన నూతన విద్య సంవత్సరంలో ఉపాధ్యాయు నిగా పనిచేస్తున్న ఆదర్శ పాఠశాలకు తన ఇద్దరు కుమారులతో వచ్చి పెద్ద కుమారుడు ఉదయ్ కార్తికేయను తరగతిలో, చిన్న కుమారు డు గౌతమ్ కార్తికేయను ఆరవ తరగతిలో అడ్మిషన్ చేయించడం పట్ల పాఠశాల హెచ్ఎం షాదుల్,తోటి ఉపాధ్యాయులు రాజు అతని ఇద్దరు కుమారును అభినందించారు. ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థికంగా నష్టపోతున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న అన్ని రకాల మౌళిక వసతులు, నాణ్యమైన విద్య బోధనను స్ఫూర్తిగా తీసుకోని తన ఇద్దరు కుమారులను ప్రభుత్వ బడిలో చదివించడం తోటి ఉపాధ్యాయులకు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఉపాధ్యాయుడు రాజు ఆదర్శంగా నిలిచాడు. ఇదే స్ఫూర్తిని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రజా ప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనపై ప్రజలందరికీ నమ్మకం కలుగుతుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎలిగేడు పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్

**సూర్య ఎలిగేడు**



జూన్ 13 న జరగనున్న ఎలిగేడు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వచ్చే మంత్రుల పర్యటనకు పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో ఎలిగేడు పోలీస్ స్టేషన్ భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎలిగేడులోరాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఏసిపి గజ్జి కృష్ణ , సి ఐ సుబ్బారెడ్డి తహసిల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిష నర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో నీటి సమస్య తొలగించాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**- అధికారులకు ఆదేశం**

**సూర్య మెట్‌పల్లి:**



పట్టణంలోని వెల్లుల్ల రోడ్ హిందూ స్మశాన వాటికలో నీటి సమస్య పరిష్కరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ అధికారుల ను ఆదేశించారు. ఈ మేరకు గురువారం స్మశాన వాటికను సందర్శించి పరిశీలించారు. హిందూ స్మశాన వాటికలో వసతులు కల్పించాలని. దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మోహన్, డి ఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, మాజీ కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ళకిషోర్, నాయకులు ఆకుల ప్రవీణ్, బర్ల అర్జున్, తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహంలో వసతి సౌకర్యం

**- హరి అశోక్ కుమార్,రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్,తెలంగాణ మున్నూరు కాపు సంఘం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్ కాచిగూడ లో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం లో జిల్లాల నుంచి వచ్చే మున్నూరు కాపు విద్యార్థులు వసతి సౌకర్యం పొంద వచ్చని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తగు ధ్రువపత్రాలతో ఈ నెల జూన్ 14 వ తేదీ నుంచి 28 జూన్ వరకు దరఖా స్తులు స్వీకరిస్తామని,అర్హులకు తగు సాయం అందిస్తామని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్ వెంకట్ రావు ప్రకటించారన్నారు. పిజి, డిగ్రీ? ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఎం.బి.బి.ఎస్, బి.ఫార్మసీ,బి.ఈ,హెూటల్ మేనేజిమెంట్ లాంటి కోర్సుల్లో 2025-2026 విద్యా సంవత్సరం లో అడ్మిషన్లు పొందే వీలుందని ,కార్యాలయం సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని,ఇతర వివరాలకై ఫోన్ నెంబర్ .040-24658160 /9491627 404 లో సంప్రదించ వచ్చని మున్నూరు కాపు విద్యార్థుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## రాజకీయ ప్రస్థాన పుస్తకావిష్కరణ

**సూర్య పెగడపల్లి**



బిఆర్ఎస్ మాజీ మంత్రి, ధర్మపురి మాజీ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ రాజకీయ ప్రస్థానం పుస్తకావిష్కరణ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం రాజకీయ జీవిత చరిత్ర పుస్తకాన్ని బి ఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికుడిగా మొదలై, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహిస్తూ, తన రాజకీయ జీవిత చరిత్రలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్నలను పొందాడని అన్నారు. యువతకు ఆయన చరిత్ర ఆదర్శనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గోలి శోభా సురేందర్ రెడ్డి, ఇరుగురాల ఆనందం, కోరుకంటి రాజేశ్వరరావు, గాజుల గంగాధర్, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, నా రెడ్డి రాజిరెడ్డి, బండి వెంకన్న, అందే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గం నియామకం

**సూర్య మెట్‌పల్లి:**

భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ గురువారం ప్రకటించారు. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొడ్ల నాగేష్, మద్దెల లావణ్య, జెట్టి రూపేష్ జుంగుల అనిల్, తొగిటి రమేష్, కానూరి గంగాసాగర్, సుంకే అశోక్, తోకల నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా సుంకేటి విజయ్, మర్రి నంద కిషోర్, కుడుకల రఘు, పన్నాల రాఘవ రెడ్డి, కార్యదర్శులుగా అరిగేలా రాకేష్, ముక్క నరేష్, గుంటుక హన్మండ్లు, మొగిలిపాక రాజయ్య, బొడ్ల ఆనంద్, దండికే నర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, కాదస్తు శ్రీనివాస్, కోశాధికారిగా తల్లోజీ భాస్కర్,కార్యవర్గ సభ్యులు భోగ దత్తు, సోమిడి సునీత, వెలుమల రాజు, వాల్గోట్ నరేంధర్,ఓంకారి నవీన్,కట్ల శ్రీకాంత్, పడిగెల శ్రీనివాస్, గట్ల శ్రీకాంత్, కోయాల్కర్ రాజ్ కుమార్, బారెడి శ్రావణ్, గడ్డం మల్లేష్, లోలపు సురేష్, దొంతుల చిన్న రాజం, బాజిరెడ్డి రమేష్, లక్ష్మి నారాయణ, పొలాస భూమేష్, సంపంగి పెద్ద రాజం, లను నియమించినట్లు నేనే ముఖం గురువారం నుండి అమల్లోకి వస్తుందని పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో గురు వారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో ప్రాంతీయ వ్యవ సాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్త డా. డి. పద్మజా మాట్లాడుతూ ఈ వాన కాలానికి వేసుకోవలసిన వరి వంగడాల గురించి రైతులకు వివరించారు. వరి సన్న రకాలు JGL 27356, KNM 1638 రకాలను సూచించారు. కీటక శాస్త్ర విభాగ, శాస్త్రవేత్త Y. స్వాతి మాట్లాడుతూ వరిలో మరియు ఇతర పంటల లో వచ్చే తెగుళ్లు పురుగులు వాటి నివారణ గురించి వివరించారు. అలాగే విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికా రి పి జ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వాడకూడ దని, దుక్కిలో సూటి ఎరువులు అయినా డీఏపీ లాంటిది వాడుకోవాలని తెలిపారు. యూరియా వాడకాన్ని తగ్గించి అవసరమైన మేరకే వాడుకోవాల ని రైతులకి సూచించారు. చివరగా గ్రామపంచాయతీ ఆవరణలో ఉసిరి మొక్క నాటి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత మరియు రైతుల పాల్గొన్నారు.

## పెగ్గర్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**




మండలంలోని పెగ్గర్ల గ్రామంలో గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆద్వర్యంలో గుడెటి కాపు సంఘ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఆసుపత్రి వైద్యులు వంశీ 120 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారని తెలిపారు. పల్లె ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాలను ఎర్పాటు చేస్తున్నామని తెలిపారు. మా ఆసుపత్రిలో 24 గంటల తో పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో గుడేటి కాపు సంఘం అధ్యక్షుడు, తాజా మాజీ సర్పంచు జవిడి ప్రతాప రెడ్డి,ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్ర శేఖర్, సాయి తేజ, కో- ఆర్డినేటర్ శ్రీ కాంత్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్చాలి

**-సూపర్వైజర్ ప్రతిభ**

**సూర్య మెట్‌పల్లి**



మూడు సంవత్సరాల లోపు పిల్లల ను అంగన్వాడి కేంద్రంలో చేర్పిం చాలని ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజ ర్ ప్రతిభ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంప్ అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థు లను ప్రాథమిక విద్యలో చేర్చే అంశంపై అవగాహన కల్పించారు. పూర్వ ప్రాథమిక విద్యతో చిన్నారుల శరీరక, మానసిక, మేదో వికాస అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో పోషణ్ వాటిక కార్యక్రమంలో భాగంగా న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసి దాని ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుమలత, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## తక్కల్లపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకొని బడుగు బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు గురువారం భూమి పూజ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు,బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశం ను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ ఇ శ్రేయ, పంచాయతీ కార్యదర్శి పూజిత, ఎ ఎం సి డైరెక్టర్ అల్లకొండ విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి, రాజ గంగారాం తదితరులు ఉన్నారు.

# ప్రజల గొంతు నొక్కడానికే పోలీస్ స్టేషన్ ఏర్పాటు..!

## - బీ ఆర్ ఎస్ నేతల ఆరోపణ

**సూర్య ఎలిగేడు**

రైతులకు,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు సంక్షేమ హామీలు మరచి, ప్రశ్నించే ప్రజల గొంతునొక్కడానికే ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ను కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నారని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు తానుపర్తి మోహన్ రావు లు ఆరోపించారు. గురువారం ఎలిగేడులో సమావేశంలో మాట్లాడుతూ ఎలిగేడు మండల ప్రజలు పోలీస్ స్టేషన్ కావాలని ఎవరు అడగకున్న కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ ముందు గెలవడానికి ఇచ్చిన హామీలను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆ గొంతులను అనిచి వేసే ఉద్దేశంతో పోలీస్ వ్యవస్థను వాడుకోవడానికి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.బీసీ హాస్టల్, మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లేక బడుగు, బలహీన వర్గాల ప్రజల కు ఇచ్చిన హామీని మరచి అదే జూనియర్ కాలేజీ బిల్డింగ్ లోనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇటీవల రెవిన్యూ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గ్రామాలలో కొంతమందికే పట్టాలి ఇవ్వడంతో నిజమైన అర్హులను ఇందిరమ్మ ఇండ్లకు దూరంచేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిజమైన అర్హులకు కాకుండా కేవలం ఇందిరమ్మ కమిటీలా పేరు చెప్పి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని తెలిపారు. ఎలిగేడు మండలాన్ని రెవెన్యూ పైలేట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పి ప్రజల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించి తూతూ మంత్రంగా పరిశీలన చేశారని అన్నారు. భూభారతి పై వచ్చిన రెవిన్యూ దరఖాస్తులు నామ మాత్రం గానే పరిష్కారం అయినాయి భూభారతి ద్వారా నిజమైన పేదలకు పరిష్కారం కాలేదని తెలిపారు.ఇచ్చిన హామీలు నెరవేర్చక రైతులను, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా హామీలు అమల చేయాలన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాలలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక బి ఆర్ఎస్ నాయకులను కెసిఆర్ ను విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. ఎలాగైనా స్థానిక సంస్థల్లో ప్రజలు తిరిగి బి ఆర్ఎస్ ను గెలిపిస్తారని తెలిసి హడావిడిగా రోడ్లు పోలీస్ స్టేషన్లో అభివృద్ధి కార్యక్రమాలకు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ కప్పల, ప్రవీణ్, న్యాతరి పోచాలు, కాంపల్లి బాపయ్య, బద్ధం తిరుపతిరెడ్డి, బాసంపల్లి రాజేష్, బాసంపల్లి వినోద్, బోయిన సత్యం, అనిల్, గొళ్ళె, లక్ష్మణ్, చెవుల అజయ్ బి ఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ నర్సరీని సందర్శించిన సిసిఎఫ్ శర్వానంద్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కల్లెడ అటవీ శాఖ నర్సరీని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానంద్ గురువారం సందర్శించారు. నర్సరీకి చేరుకున్న ఆయన అక్కడ ఏర్పాటు చేసిన మొక్కల గ్యాలరీలను పరిశీలించారు. ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా గ్రామ గ్రామాన మొక్కలను నాటాలని, అటవీ ప్రాంతాన్ని సంరక్షించాలని అధికారులకు సూచించారు. నర్సరీనీ పరిశీలించిన సిసిఎఫ్, నర్సరీ నిర్వహణ పై అధికారులను అభినందించారు. ఇక్కడ జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవి ప్రసాద్, రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవి కుమార్, బీట్ ఆఫీసర్ రవీంద్రనాయక్ లు ఉన్నారు.

## విమాన ప్రమాదం దురదృష్టకరం

### - సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్

**సూర్య కరీంనగర్**



గుజరాత్ లోని అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 242 మంది ప్రయాణికులతో బయలుదేరిన విమానం ఎయిర్ పోర్ట్ కు సమీపంలో ఉన్న బిజె మేడికల్ కాలేజీపై పడింది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని తో పాటు మెడికల్ విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, విదేశీయులు పెద్ద మొత్తంలో మృత్యువాత పడటం దురదృష్టకరం. మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## పాఠశాల క్రీడాస్థలాన్ని కాపాడాలి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని సుద్దాల ప్రభుత్వ పాఠశాల క్రీడా స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని గ్రామస్తులు రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహశీల్దార్ ఎల్సాని ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల క్రీడాస్థలాలు కొందరు కబ్జాదారులు చదును చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి పాఠశాల క్రీడా స్థలం కబ్జా కాకుండా కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబోజీ లక్ష్మీ నారాయణ, కాశవేని మహేష్,ఎరవెల్లి నాగరాజు, ఉప్పులగంగయ్య,అంజయ్య,రమేష్,ప్రవీణ్,దేవయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బోనాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో గ్రామస్తులు బోనాలు తీశారు.డప్పు చప్పుల మధ్య అమ్మవారికి బోనాల సమర్పించారు.చిన్న బోనాల పదో వార్డులో అన్ని వర్గాల ప్రజలు పోచమ్మకు బోనాలు సమర్పించారు.మహిళలు అత్యంత ఉత్సాహంగా నూతన వస్త్రాలు ధరించి నెత్తిపై బోనాలు ఎత్తుకొని డబ్బు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ పోచమ్మ దేవాలయానికి తరలి వెళ్లారు. అనంతరం అక్కడ అమ్మవారికి బోనాలు సమర్పించారు.తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని సకాలంలో వర్షాలు కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని వేడుకున్నారు.రాత్రికి మైసమ్మ దేవతకు బోనాల సమర్పించనున్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కేతిరెడ్డి ఎల్లారెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా కేతిరెడ్డి ఎల్లారెడ్డి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామకృష్ణ రెడ్డి, కోశాధికారిగా కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులు ఎల్లారెడ్డి మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని ...తన నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించండి.

**సూర్య పాలకుర్తి.**



లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగును అందరు సద్వినియోగం చేసుకోవాలని శాఖ అధికారిని జ్యోతి రైతులకు సూచించారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చునని ఆమె అన్నారు. మండలంలోని ఈసాల తక్కల్లపల్లిలో గురువారం మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని 10 ఎకరాలలో ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. జిల్లాలో ఆయిల్ మొక్కల సాగును ప్రత్యేకంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. మూడు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి చేతికి వస్తుందని కొనడానికి కూడా మిల్లర్లు రెడీగా ఉన్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్ తరగతులు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2025-26 విద్య సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమవుతున్నాయని గురు వారం ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ వొకేషనల్ కోర్సులో భాగంగా కంప్యూటరు సైన్స్ గ్రూప్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు కంప్యూటరు సైన్స్ కు దరఖాస్తు చేసుకోవచ్చని , ప్రథమ సంవత్సరంలో40 సీట్లను కేటాయించారని తెలిపారు.

**గెస్టు లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు**

కెజిబివి 2025- 2026 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. వొకేషనల్ కోర్సు కంప్యూటర్ సైన్స్ లో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.కస్తూర్బా పాఠశాల లో ఈ నెల 16 న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. విద్య అర్హతలు కంప్యూటరు సైన్స్ కు బి ఈ, బి టెక్, సి ఎస్ ఈ/ఐ టి, ఎం సి ఎ,ఎం ఎస్ కంప్యూటర్, ఎంఎస్ ఐటి, ఎం ఎస్ టి ఎస్, ఇంగ్లీషు సబ్జెక్టు లో ఎం ఎ ఇంగ్లీషు చదినవారు అర్హులని పేర్కొన్నారు.




## పర్యావరణ పరిరక్షణలో లయన్స్ క్లబ్ కృషి అభినందనీయం

### - శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రో. ఉమేష్ కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ లో పనిచేయుచున్న 50 మంది సెక్యూరిటీ అధికారులకు, సిబ్బందికి జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ ప్రో. ఉమేష్ కుమార్ హాజరై పర్యావరణ పరిరక్షణకై లయన్స్ క్లబ్ చేస్తున్న కృషిని కొనియాడారు. సమాజ హితం కోసం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని, అవసరార్థులను గుర్తించి ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో. రవికుమార్, క్లబ్ అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహా రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, డైరెక్టర్ లయన్ అలిశెట్టి శ్రీనివాస్, ప్రొఫెసర్లు హరికాంత్, సురేష్ కుమార్, కిషోర్, కృష్ణ కుమార్, సెక్యూరిటీ అధికారి దాది సాగర్ , సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లి గ్రామములో అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న గుర్రం శ్రీనివాస్ అను వ్యక్తి ఇంటి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు తనిఖీ చేయగా తన ఇంటి వెనకాల ఉన్న గడ్డివాములో సుమారు 101 లీ మద్యం బాటిల్స్ , ఒక సెల్ ఫోను ఉండగా వాటిని పంచుల సమక్షంలో పంచనామా జరిపి వాటిని స్వాధీనపరచుకొని అట్టి మధ్యమును గుర్రం శ్రీనివాసును అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి అతనిపై తగు చర్య నిమిత్తం కేసు నమోదు చేసినారు.ఇక నుండి ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్మిన, కాలనీలో ఉన్న ప్రజలను ఇబ్బందుల గురిచేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో పేద వాడి సొంతింటి కల సాకారం

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో కిరాయి దారు నుండి ఇంటి యజమానులుగా మారిన ప్రజల కల సాకారమైందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన నిమిషకవి మాధవి నూతన గృహప్రవేశం జరగగా నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో హాజరై కుటుంబ సభ్యులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నో ఏళ్ల సొంతింటి కల సాకారం తో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి,కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ బెడ్ రూం లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూస్తున్నామని,



పేద వాడి సొంతింటి కల సాకారం అయిందన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నాణ్యతతో నిర్మాణం జరిగి కిరాయి దారు నుండి ఇంటి యజమానులుగా ప్రజలు మారడం సంతోషకర మన్నారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లో చేరానని ముఖ్యమంత్రి సహకారం తో జగిత్యాల మరింత అభివృద్ధి చేస్తానన్నారు. 70 కోట్ల నిధులు మంజూరు కాగా జగిత్యాల రూపు రేఖలు మార్చే అవకాశం ముఖ్యమంత్రి కల్పించారన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు కాలనీలో స్కూల్, అంగన్వాడి కేంద్రాలను ,గుడి,కమ్యూనిటీ హాల్,బస్టాండు అనేక మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది. ఇప్పటికే చాలా మంది ఇక్కడ నివసిస్తున్నారు అని అందరికీ శుభా కాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రంగు మహేష్, ములసపు మహేష్, ప్రవీణ్ రావు, నిమిష కవి వంశీబాబు ,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికొరకే ప్రభుత్వ పాఠశాలలు

## - జిల్లా విద్యాధికారి మాధవి

**సూర్య ధర్మారం**

విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, సమగ్ర అభివృద్ధి పెంపొందించుటకే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ఉదయం ధర్మారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆమే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా నెలకొని ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని వివిధ రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. గత సంవత్సరం ధర్మారం మండలం పదవతరగతి ఫలితాల్లో మరియు ఎఫ్. ఎల్. ఎన్ చాంపియన్ షిప్ పోటిల్లో అగ్రభాగాన నిలవటం ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం అని అన్నారు.తర్వాత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం స్వయంగా తిని మధ్యాహ్నభోజన ఏజెన్సీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే



ఈ రోజు నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ వివరాలను సమీక్షించారు.విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యారలకు అడ్మిషన్ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

### నూతన ప్రవేశాల్లో ప్రాథమిక పాఠశాల భేష్....

పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజే పద్నాలుగు మంది విద్యార్థులు ప్రవేశం పొందటం పట్ల జిల్లా విద్యాధికారి మాధవి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి విద్యార్థులకు ప్రవేశ పత్రాలను స్వయంగా అందించారు. ప్రవేటు పాఠశాలల నుండి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుకురావటం మంచి పరిణామం అనీ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తూ అన్ని పాఠశాలల్ని బలోపేతం చేయటానికి కంకణబద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,కాంప్లెక్ష్ రిసోర్స్ పర్సన్ ప్రేం సాగర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

## - జిఎం కొలిపాక నాగేశ్వరరావు

**4సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఆర్జీ-3, ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెక్యూరిటీ చెక్ పోస్ట్ లలో తలుపులు, కిటికీలు లేని చోట నూతన చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ, సివిల్ విభాగాలలో ఆర్.ఓ.ప్లాంట్ ఏర్పాటు చేయడం, ఏరియాలోని సెక్యూరిటీ చెక్ పోస్టలలో ఎ.సి.లను అమర్చడం, ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గను లలో స్క్రాప్ యాడ్ ఏర్పా టు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో త్రాగు నీటి కోసం బోర్ వేయించడం, సెంటినరీ కాలనీలో పారిశుధ్య పనులు చేయడం, ఓసీపీ-




2లోని ఎస్ అండ్ డి, ఎలక్ట్రికల్ సెక్షన్స్ లో ఆర్.ఓ. ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం, ఓసీపీ-2 బేస్ వర్క్ షాప్, డంపర్ సెక్షన్ నుండి మిషన్ షాప్ వరకు రూఫ్ రేకులు మార్చడం, ఓసీపీ-2 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగుదొడ్లను నిర్మించడం, ఆర్జీ-3, ఎపిఎలోని జనరల్ మేనేజర్ కార్యాల యం, వివిధ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్‌ల కార్యాలయాలను ఆధునీకరించి, నూతన సామాగ్రి ఏర్పాటు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబం ధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలి పారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, ఇ.గంగాధర్, బి.భాస్కరరాజు, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్,విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయభాస్కర్, చంద్రశేఖర్, టి.రఘురామ్, షబ్బీరుద్దీన్, అధికారులు మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తడి కోసం తండ్లాడే సరసిజ కవిత్వం

## - డాక్టర్ నలిమెల భాస్కర్

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రతినెల పౌర్ణమి రోజున నిర్వహించే ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమాన్ని కవులు పెనుగొండ బసవేశ్వర్ పెనుగొండ సరసిజ దంపతుల డాబా మీద నిర్వహించారు. 146వ ఎన్నిల ముచ్చట్ల కార్యక్రమంలో కవయిత్రి పెనుగొండ సరసిజ మూడవ కవితా సంపుటి "పద అలా నడిచొద్దాం" ను ఆవిష్కరించారు. తెరవే అధ్యక్షులు దామరకుంట శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి అనువాదకులు బహుభాషా వేత్త డాక్టర్ నలమెల భాస్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించగా, తెరవే ప్రధాన కార్యదర్శి సి వి కుమార్ కవితా సంపుటిని సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నలిమెల భాస్కర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సాహిత్య రంగంలో రాణిస్తూ మూడు సంపుటాలను వెలువరించిన సరసిజ స్త్రీవాదకవయిత్రిగా తన బలమైన ముద్రను సాహితీ లోకంలో స్థిరపరచుకొని, పద అలా నడిచొద్దాం లో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నటువంటి ఆధునిక యుగంలో మనిషి మనిషి కలిసి బంధాలను బలపరచుకోవాలని ,మనిషి లోపలి తడికై వెతుకుతూ మానవత్వాన్ని మేల్కొల్పే కవితలను ఈ సంపుటిలో వెలువరించిందని అన్నారు. సమీక్షకులు సీవీ కుమార్ మాట్లాడుతూ మొదటి రెండు కవిత సంపుటాలలో బలమైన స్త్రీవాదిగా మనందరికీ పరిచయం అయినను ఈ మూడవ పుస్తకంతో మానవత్వాన్ని, ప్రేమను, స్త్రీవాదాన్ని ,సామాజిక కోణాలను స్పృశిస్తూ ,అందరం కలిసి నడిచి ఒక మానవతా లోకానికి కృషి చేయాలనే దిశగా తన కవితలను రచించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు అన్నవరం దేవేందర్ ,గాజోజు నాగభూషణం, బుర్ర వెంకటేశ్వర్లు ,కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, గుండు రమణయ్య, తోట నిర్మల రాణి, నీలగిరి అనిత పద్మశ్రీ ,చిందం సునీత, రజిత కవులు మేధావులు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ఎండపల్లి ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య ఎండ పల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని బాలుర వసతి గృహం నందు ప్రవేశాల కొరకు అర్హులైన బాలురు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి ఎండి అప్సర్ ఒక ప్రకటనలో తెలిపారు, మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ వసతి గృహంలో నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ బెడ్ షీట్స్, కార్పెట్స్, నాలుగు జతల దుస్తులు, అలాగే ప్రతి విద్యార్థికి మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు 150 రూపాయలు, 8 నుండి 10వ తరగతి వరకు 200 రూపాయలు స్టేషనరీ బిల్లు అందించబడుతుందని, అలాగే వసతి గృహంలో గ్లిజర్,టీవీ, ప్యూరిఫైడ్ త్రాగునీటి సౌకర్యం, అలాగే నాణ్యమైన రుచికరమైన భోజన వసతి కల్పించబడుతుందనీ,మిగతా వివరాలకు నేరుగా వసతి గృహంలో గాని లేదా కింది 8919954982 ఫోన్ నెంబర్లో సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్

## - ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య ధర్మపురి**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్ అన్నారు. గురువారం మండలం లోని జైన మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, ఏక రూప దుస్తులను అందజేస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుజాత లతో పాట, జైన గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కుడిక్యాల మహేష్, వీఓఏ లావణ్య, అల్లె రమేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రహరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### అంగన్వాడి కేంద్రాల్లో

# పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గురువారం సిడిపీవో మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక అనగా పెరటి తోట పెంచడం ద్వారా రోజు వారి అందించే ఆహారంలో పెస్టిసైడ్ వాడని పోషక విలువలతో కూడినటువంటి ఆకుకూరలు, కూరగాయలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు హెచ్.ఎస్.ఐ.ఎం. ఒక పూట సంపూర్ణ భోజనంగా అందించడం జరుగుతుందని,ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు అందించే టి హెచ్ ఆర్ గుడ్లు,బాలామృతంలో ఉన్నటువంటి పోషక విలువల గూర్చి తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు రోజువారి వీటిని అందించడం



ద్వారా వారి యొక్క పెరుగుదలలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు స్నేహపూరితమైన వాతావరణంలో విద్యను అందిస్తూ వారి యొక్క మానసిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని పిల్లలకు మంచి అలవాట్లు, సంభాషణ ఆట,పాట,కథ సుజనాత్మకత, సంసిద్ధులతో కూడినటువంటి విద్యను అందించబడునని, తల్లులందరు తప్పనిసరిగా తమ యొక్క ఇంటిలో టెర్రస్ గార్డెన్ లేదా పెరటి తోటలు లేదంటే ఉన్న స్థలంలోనే చిన్నగా కుండీలలో వీలైన విధంగా అవసరమైన ఆకుకూరలు కరివేపాకు బచ్చలి, పుదీనా, గోంగూర,కొత్తిమీర,మెంతి లాంటివి పెంచుతూ వాటిని రోజువారి ఆహారంలో పిల్లలకు కుటుంబ సభ్యులకు అందించాలని తెలిపారు.ప్రభుత్వం అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు, పిల్లలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ, అంగన్వాడీ టీచర్స్ సువర్ణ,సహార, బుజ్జమ్మ, సుజాత, అనురాధ, రమ్య,ఆయమ్మ భాగ్యలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జీతాల నిలిపివేతను తక్షణమే రద్దు చేసి మైనారిటీలకు న్యాయం చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్**

**సూర్య కోరుట్ల రూరల్**

తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖలో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు గత కొన్ని నెలలుగా వేతనాల కోసం నిరీక్షిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2025 ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికీ విడుదల కాలేదు. ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ, ఆర్థిక శాఖ ఇంకా ఎం.ఎఫ్.సి. కార్పొరేషన్. పిడి. ఖాతాలోకి విడుదల చేయకపోవడం అన్యాయం. అని సమాజ్‌వాది పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందని ఆయన అన్నారు ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ ఇది కేవలం వేతనాల సమస్య మాత్రమే కాదు ఇది మైనారిటీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి ప్రతిబింబం. పేద కుటుంబాల జీవితాలతో ప్రభుత్వం అటు నేతలు ఇటు అధికారులు ఆటలాడతారా



అంటూ ప్రశ్నించారు ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి మైనారిటీలకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక మంత్రి ఇప్పటికీ స్పందించకపోవడం శోచనీయమని, నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ్‌వాది పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల వెలుగులో దేశంలో సామాజిక న్యాయాన్ని సమర్థించేందుకు. ముస్లింలు దళితులు, ఇతర అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని, మైనారిటీ ఉద్యోగులను అణగదొక్కే విధానాన్ని మేము ఏ మాత్రం సహించము. ప్రభుత్వం తక్షణమే పిడి. ఖాతాలో నిధులు విడుదల చేసి జీతాలు చెల్లించ కపోతే. సమాజ్‌వాది పార్టీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని ముజాహిద్, హెచ్చరించారు.

## డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి హైదరాబాద్‌లో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథులు ఏనుగు నరసింహారెడ్డి.. కోట్ల వెంకటేశ్వర రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ రెడ్డి వైద్యుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. కాగా దేవి లక్ష్మీ నరసయ్య 1992 నుండి ఇప్పటివరకు 69 సార్లు రక్తదానం చేశారు. పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ వృక్ష మిత్ర అవార్డు గెలుచుకున్నారు... యోగ వాలంటీర్ గా సేవలందించారు.. జెసిఐ ట్రైనర్ గా ప్రెసిడెంట్ గా వివిధ చాప్టర్లను నెలకొల్పి దాదాపు వేలాదిమంది విద్యార్థులకు మోటివేషన్ తరగతులు ఇప్పించాడు.. మెడికల్ క్యాంప్ లో నిర్వహించడం జరిగింది.. వేసవిలో చలివేంద్రాలు.. శిక్షణ శిబిరాలు.. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రాక్ షూట్లు షూస్ ప్రైజ్ మనీ అందజేసేవారు. తన జీవితంలో నుంచి 15% ఖర్చు పెట్టే పేదవారికి ఖర్చుపెట్టి. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులంతా ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ కోసం తన పోలీసు ఉద్యోగానికి స్వచ్ఛందంగా పదవి విరమణ చేసి తెలంగాణ సాధించేవరకు పోరాటం చేయడం జరిగింది.

## విద్యార్థులకు వరం ప్రభుత్వ పాఠశాల

**- ఎంఈఓ విజయ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులకు వరం ప్రభుత్వ పాఠశాలలో అని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయకుమార్ అన్నారు. గురువారం మండలం లోని గుండారం గ్రామపంచాయతీ పరిధి ఎం పి పి ఎస్ రాజాపూర్ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ ఎల్ కేజీ మరియు యూకేజీ నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఇందులో భాగంగా రాజాపూర్ పాఠశాలను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు మరియు మధ్యాహ్న భోజనం వారానికి మూడు రోజులు గుడ్లతో అందించడం జరుగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎంపీపీ ఎస్ రాజాపూర్ పాఠశాలలో 100 శాతం గురుకుల సీట్లు సాధించడం అలాగే విద్యా సంవత్సరం గాను పెద్దపల్లి జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషన్ లీటర్స్ అండ్ న్యూమరాలజి విభాగంలో ఛాంపియన్‌గా నిలవడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అవునూరి లలిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రాజమౌళి గౌడ్ ఉపాధ్యాయులు మమత సమత విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ అన్నారు. గురువారం మండలం లోని పెంచికల్ పేట గ్రామంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి సెంటర్, వైకుంఠధామం, చెత్తచెదారం గుంట, వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బంది చే ఇంటింటా



చెత్త సేకరణ జరిపి సేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రవళికను ఆదేశించారు. మంచినీటి ట్యాంక్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు నిర్దేశిత ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట ఇన్చార్జి మండల అధికారి ఏ మారుతి, గ్రామ కార్యదర్శి ప్రవళిక ఉన్నారు.

## సినారే సాహిత్యం అజరామరం

**- కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సినారే సాహిత్యం విశ్వ విఖ్యాతి గాంచిందని, ఆయన సాహిత్యం అజరామరమని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు కొనియాడారు. గురువారం జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినారే వర్ధంతి సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సాహిత్యం పై కవి సమ్మేళనం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా బోనాల ఉత్సవాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని తాట్లవాయి,రామాజీపేట తదితర గ్రామాల్లో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల నడుమ ఘనంగా గ్రామ దేవతలు పోచమ్మ అమ్మవార్ల ప్రతిమను ఆలకరించి ఇంటి నుండి బోనాల పండగ నిర్వహించారు.బోనాలను వండుకొని ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కుల సంఘాల పెద్ద మనుషులు,నాయకులు,యూత్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయి అని కమాన్ పూర్ గుండారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలల నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యందు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని "చేంజ్ ఫర్ టీచ్" లో భాగంగా గుండారం పాఠశాల ఎంపికైందని అన్నారు. ఇందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలో డిజిటల్ స్మార్ట్ క్లాస్ లు నిర్వహించడం జరుగుతుందని ఇంకా ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపించి అధిక ఫీజులు చెల్లించకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సత్యనారాయణ, మునిష్, సంతోష్, ఉమామహేశ్వరి, తన్వీర్ సుల్తానా, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

**- వివివి మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో మేము నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా నేను చేస్తున్న సామాజిక సేవకు తోడు గత కొంతకాలంగా నిర్వహిస్తున్న ఆవార్డుల వేడుకకు హాజరైన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంస్థ కార్యవర్గం అంతా గోదావరిఖనికి చెందినవారు కావడం వల్ల హైదరాబాద్‌లో ప్రతి ఒక్క పనిని తాను భుజాలపై వేసుకుని చేయాల్సి వచ్చింది అన్నారు. దీనివల్ల చాలా మంది అతిథులను మళ్లీ మళ్లీ కలవలేకపోయాను. దాని వల్ల చాలామంది హాజరుకాకపోవడం కొంత లోటుగా అనిపించింది. దీనికి ఇక సభ వేదిక మీద కొంత ఇబ్బంది కూడా జరిగింది. దీంతో కొంత లోపం కనిపించింది. 33 వార్షికోత్సవం చేస్తానా చేయనా అని ఇప్పుడే చెప్పలేను కానీ, చేస్తే ఈ లోపాల సవరించుకుంటాను. దాదాపు పూర్తిగా ప్రక్షాళన చేశాకే కార్యక్రమాన్ని నిర్వహిస్తాను. ఏది ఏమైనా ఎక్కడెక్కడినుండో వచ్చి ఇబ్బందులు ఉన్నా.. సహకరించినందుకు నాకు సహకరించిన మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు, అని మధు ధర్మారెడ్డి అన్నారు. సహకరించని మిత్రులకు మరీ మరీ ధన్యవాదాలు తెలుపుతూ అందరూ క్షేమంగా ఇండ్లకు చేరారని భావిస్తున్నాను అని అన్నారు.

# పిల్లలకు స్వాగతం పలికిన టీచర్లు

సూర్య, పాలకుర్తి.

పాఠశాలలో పున ప్రారంభమైన వేళ గురువారం ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పుష్పగుచ్ఛాలి ఇచ్చి స్వాగతం పలికారు. 60 రోజుల వేసవి సెలవులను అనంతరం విద్యార్థులంతా నవ్వుతూ పాఠశాలల బాట పట్టారు. ప్రతి పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఉపాధ్యాయులు మామిడి తోరణాలతో బెలూన్లతో రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. విద్యార్థులను ఆకట్టుకునేందుకు ఉపాధ్యాయులు మొదటి రోజే స్కూల్ యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలను అందించారు. అలాగే మెనూ అనుసరించి చక్కటి భోజనాన్ని



కూడా సిద్ధం చేశారు. వీటన్నిటికీ తోడు మెగా టీచర్ పేరెంట్ సమావేశాలను నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల బలోపేతం కోసం సహకారాన్ని కోరారు అంతేకాకుండా వారి నుండి కూడా పలు సూచనలను స్వీకరించారు.

అకాడమిక్ మొదటి రోజు కావడంతో అటు విద్యార్థులలనే కాకుండా ఉపాధ్యాయుల్లో కూడా జోష్ కనబడింది. సెలవుల అనంతరం మొదటి రోజు కలవడంతో అందరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిబాటను విజయవంతం చేసేందుకు టీచర్లు సమీక్షించుకున్నారు. ఎంఈఓ విమల పాఠశాలల పనితీరును సమీక్షించారు. బసంత నగర్ జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గాయత్రి నేతృత్వంలో జరిగిన పేరెంట్స్ మీటింగ్లో పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్ పర్సన్ సత్యవతి తో పాటు పాఠశాల సిబ్బంది ఉదయ, అనురాధ పాల్గొన్నారు.

## మంథని డివిజన్ లో ఎన్‌పిడిసిఎల్ ఫోన్ నంబర్లు మార్పు

సూర్య, సెంటినరీ కాలనీ



మంథని డివిజన్ లో అధికారులకు గతంలో ఉన్న నంబర్ల స్థానంలో నూతనంగా సెల్ ఫోన్ నెంబర్లు మార్పిడం జరిగిందని ఎన్ పి డి సి ఎల్ మంథని డి ఈ ప్రభాకర్ కమాన్ పూర్ లో ఒక ప్రకటనలో తెలిపారు. డి ఈ ఆపరేషన్ మంథని 8712484328, ఏ డి ఈ ఆపరేషన్ మంథని 8712484416, ఏ డి ఈ ఆపరేషన్ గోదావరిఖని 8712484362, ఏ డి ఈ ఆపరేషన్ రామగుండం 8712484441, ఏఈ టెక్నికల్ డివిజన్ ఆఫీస్ మంథని 8712484329, ఏ ఈ కమర్షియల్ డివిజన్ ఆఫీస్ మంథని 8712484331, ఏ ఈ ఆపరేషన్ మంథని, 8712484402, ఏ ఏ ఈ ఆపరేషన్ ముత్తారం 8712484409, ఏ ఏ ఈ ఆపరేషన్ కమాన్ పూర్ 8712484383, ఏ ఈ ఆపరేషన్ బేగంపేట్ 8712484366, ఏఈ ఆపరేషన్ ఎక్స్ప్రూర్ 8712484377, ఏ ఈ ఆపరేషన్ గోదావరిఖని ఈస్ట్ 8712484341, ఏఈ ఆపరేషన్ గోదావరిఖని వెస్ట్ 8712484336, ఏఈ ఆపరేషన్ పీజీ సెంటర్ 8712484359, ఏ ఈ ఆపరేషన్ మార్కండేయ కాలనీ గోదావరిఖని 8712484350, ఏఈ ఆపరేషన్ రామగుండం 8712484438, ఏ ఈ ఆపరేషన్ బసంత్ నగర్ 8712484430, ఏ ఈ ఆపరేషన్ అంతర్గాం 8712484418, ఏ ఈ ఎస్ పి ఎం మంథని 8712484187, ఏ ఏ ఓ ఈ ఆర్ ఓ మంథని 8712484389, ఏ ఏ ఓ ఈ ఆర్ వో గోదావరిఖని 8712484361 పాత నంబర్ల స్థానంలో ఈ నంబర్లు మార్చబడినట్లు డి ఈ ప్రభాకర్ తెలిపారు. సత్వరమే ఈ నంబర్లు అమల్లోకి వస్తాయని వినియోగదారులు మార్పున పరిగణలోకి తీసుకోవాల్సిందిగా ప్రభాకర్ కోరారు.

## కల్లెడ నర్సరీని సందర్శించిన సిసిఎఫ్ శర్వానంద్.

సూర్య, జగిత్యాల

జగిత్యాల జిల్లా కల్లెడ అటవీ శాఖ నర్సరీని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానంద్ గురువారం సందర్శించారు. నర్సరీకి చేరుకున్న ఆయన అక్కడ ఏర్పాటు చేసిన మొక్కల గ్యాలరీలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా గ్రామ గ్రామాన మొక్కలను నాటాలని, అటవీ ప్రాంతాన్ని సంరక్షించాలని అధికారులకు సూచించారు. నర్సరీని పరిశీలించిన సిసిఎఫ్, నర్సరీ నిర్వహణ పై అధికారులను అభినందించారు. ఇక్కడ జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవి ప్రసాద్, రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవి కుమార్, బీట్ ఆఫీసర్ రవీంద్రనాయక్ లు ఉన్నారు.

## విమాన ప్రమాదం దురదృష్టకరం

### - సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్

సూర్య, కరీంనగర్

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 242 మంది ప్రయాణికులతో బయలుదేరిన విమానం ఎయిర్ పోర్ట్ కు సమీపంలో ఉన్న బిజె మెడికల్ కాలేజీపై పడింది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని తో పాటు మెడికల్ విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, విదేశీయులు పెద్ద మొత్తంలో మృత్యువాత పడటం దురదృష్టకరం. మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మ్యాథ్స్ కు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

సూర్య - కథలాపూర్

మండలంలోని మోడల్ స్కూల్ లో మ్యాథమటిక్ ఉపాధ్యాయుని ఖాళీ భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురు వారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మార్గం అనిత ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు బి ఎస్సి, బి ఈడి తో పాటు టెట్ రాసి ఉండాలని, దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 17, పరీక్ష తేదీ 18 న ఉదయం 10:00 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి

### - ప్రణవ్ బాబు

సూర్య, హుజురాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తా మని, పేదలకు లబ్ధి కలుగుతు oదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్, జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు, రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఇళ్లు రానివారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని, ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా సమ్మన్న

సూర్య, వీణవంక

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు అందజేశారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకి, రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘుకి ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకునికి పరామర్శ

సూర్య, వీణవంక

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుఖాషి యాదగిరి ఇటీవల ప్రమాదవ శాత్తు గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం వారి నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు,పుస్తకాల పంపిణీ

సూర్య-మానకొండూర్

మానకొండూర్ బాలుర పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనా చారి చేతుల మీదుగా యూనిఫామ్ లు నోటుబుక్కులు,పాఠ్యపుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనా చారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు.



## నిరుపేద దళిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అండ

### - గృహ నిర్మాణానికి ఆర్థిక చేయూత

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ్ నగర్ లో దళిత కుటుంబానికి చెందిన బెజ్జాల అనిల్-మమత కు పెద్దపల్లి రెడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. కూలి నాలి పని చేసుకునే అనిల్ కుటుంబం పూరీ గుడిసెలో నివసిస్తుంది. ప్రతి వర్షాకాలం ఈ గుడిసెలో ఉండడం వారికి,ఇద్దరు పిల్లలకి ఇబ్బందిగా మారింది. గతంలో పక్కనే గోడల వరకు ఆగిపోయిన గృహం ఉంది. ఈ విషయంపై స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు తెలియజేశారు దీంతో వారు స్పందించారు. ఆ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తామని దాతలు ముందుకు వచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, సభ్యులు మీసాల సత్యనారాయణ, పోరండ్ల పరమేశ్వర్,రేకులపల్లి శాశంక, గర్రెపల్లి సంపత్ కుమార్ వేల్పూరి సంపత్ రావు, కంకటి శ్రీనివాస్, బత్తుల రమేష్, పంపాటి శ్రీకాంత్ లు కలిసి ఇప్పటి వరకు 40 సిమెంట్ బస్తాలు, 16 రేకులు, 8 ఇనుప పైపులు, రెండు ట్రిప్పుల బ్రిక్స్, రూ. 20 వేలు సుతారి ఖర్చు కింద ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాద్రాపు ప్రశాంత్, బొంగరాల రవి, కొవ్వూరి సురేష్, వేగోళపు మల్లయ్య, సందెవేన కుమార్ యాదవ్, బెజ్జాల రాజయ్య, భోగే సతీష్, లింగాల వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా టీయుడబ్ల్యూజే(ఐజెయు) అధ్యక్షుడి బరిలో వంశీ

### - మద్దతు ప్రకటించిన రామగిరి ప్రెస్ క్లబ్

సూర్య, సెంటినరీ కాలనీ

పెద్దపల్లి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టీయుడబ్ల్యూజే(ఐజెయు) అధ్యక్షుడి బరిలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మల్లోజుల వంశీ బరిలో నిలిచారు. ఈ మేరకు గురువారం సెంటినరీ కాలనీ లో రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గోదావరిఖని ప్రెస్ క్లబ్ సెక్రటరీ పందిళ్ళ శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్తి విజయ్, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ కె.ఎస్.వాసు తో పాటు వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తనను గెలిపిస్తే జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మెజారిటీ సభ్యులందరు వంశీ కి మద్దతు ప్రకటించారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో వంశీనే గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ భాద్యులు పీవీ.రావు, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నం శ్రీనివాస్, జ్యోతుల ప్రవీణ్ , కాపర్తి వెంకటేష్, పెరబోయిన రవీందర్, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, ఉట్ల తిరుపతి రెడ్డి, బర్ల వెంకటేష్, కాపర్తి అభిలాష్, గాజుల రఘుపతి, ఏకు రవీంద్ర, సిద్ధం ప్రదీప్, దాసరి భరత్, జి.కె.రాజు, నాంసాని సందీప్, బొల్లపెల్లి సాయి కుమార్, దొంతుల మణికంఠ, పానుగంటి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## యైటింక్లయిన్ కాలనీలో ప్రాణం తీసుకున్న యువకుడు.

సూర్య యైటింక్లైన్ కాలనీ

యైటింక్లయిన్ కాలనీ షిర్కే క్వార్టర్స్ లో. గోషిక రోహిత్ అలియాస్ బిట్టూ తన తండ్రి క్వార్టర్స్ లో బెడ్ రూమ్ లో ఫ్యాన్ కు త్రాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది. టూ టౌన్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.



# కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు

-కీలక ఖనిజాల ఉత్పత్తికి ప్రముఖ జాతీయ స్థాయి సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)

- ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఉమ్మడి అవగాహన ఒప్పందం

-కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన, అధునాతన సాంకేతికత వినియోగం, ఉత్పత్తితో పాటు పర్యావరణహిత పద్ధతుల వినియోగంలో పరస్పర లాభదాయక ఒప్పందం

-భువనేశ్వర్ లోని ఐ ఎంఎం టి కార్యాలయంలో కుదిరిన ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల సంతకాలు -సింగరేణి కీలక ఖనిజ రంగ విస్తరణలో ఇది తొలి అడుగు

- సీఎండీ నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో భువనేశ్వర్ లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఒక ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలి మెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డి ఆర్ డి ఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమా వేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్, సిఎస్ఐఆర్-ఐఎం ఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇంకా ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం విశేషాలను సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ వివరిస్తూ సింగోణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి కూడా అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్పత్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సిఎస్ఐఆర్, దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని, ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కూడా ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వాటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ఫ్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, కనుక దీని కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఆస్ట్రేలియాతో కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించిన అవగాహనకు వచ్చామని, దీనిలో కూడా ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ - ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో & ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుంచి జనరల్ మేనేజర్ (ఎక్స్ప్లోరేషన్)బి.శ్రీనివాస్, బీడీ అండ్ ఎస్.పి జనరల్ మేనేజర్ వి.రామదాసు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్, తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలు కు రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారు

- ఇది రైతు ప్రభుత్వం - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్

**సూర్య, ఎల్లారెడ్డి**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో భూభారతి ని పురస్కరించుకొని రెవెన్యూ సదస్సు ను భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు, భూ సమస్యలు ఉంటే భూభారతి ద్వారా సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు ఎల్లారెడ్డి మండలంలోని. అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను భూ సమస్య లను పరిశీలి ంచి అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఆయన మాట్లాడుతూ భూ భారతి లో భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్ప టికే మండలాల్లో నూతన చట్టం గురించి ప్రభుత్వ అధికారులు అవగాహన కల్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు , గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నారు ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికా ర్డులలో పేరు, తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారస త్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూముల ను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట- బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించిన దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, తెలిపారు.



### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా

## జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్ కు అరుదైన గౌరవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రక్తదాన శిబిరాలను విరివిగా నిర్వహించి దాతల నుండి రక్తాన్ని సేకరించి పేద ప్రజల ఆరోగ్య అసరాల కొరకు వినియోగిం చేందుకు ప్రభుత్వానికి బ్లడ్ యూనిట్స్ ను అందించిన ందుకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సేవలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా ఈనెల 14 వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాదులోని రాజ్ భవన్ లో అవార్డును అందుకోను న్నారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు నరేంద్ర ఆచార్య మట్ సంస్థాన్ కామారెడ్డి వారు కేటగిరి వన్ కింద అవార్డును స్వీకరించనున్నారు.

## భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సు లో సద్వినియోగం చేసుకోవాలి

- తాసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గురువారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించామని తెలిపారు, భూ సమస్యలను రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలు వున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. ఈ సందర్భంగా అన్నారు, భూ సమస్యలు ఉంటే భూభారతి ద్వారా సద్విని యోగం చేసుకోవాలి అని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని. అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు. రైతులు, ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్ప టికే మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు, గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నామన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు, తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారస త్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవ డం, ప్రభుత్వ భూముల ను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట- బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, తెలిపారు పట్టణ కేంద్రంలోని భూభారతి సదస్సులో జూనియర్ అసిస్టెంట్ లావణ్య, మణిదీప్ రెడ్డి, శ్రీకాంత్, సర్వేయర్ కరుణాకర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య- నవీపేట్:**



మండల కేంద్రంలో గల శివాజీ నగర్ కు చెందిన విక్కీ (25) ఆరోగ్యం బాగాలేక మతిస్థిమితం కోల్పోయి గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయలుదేరి అదృశ్యమైన విషయం తెలిసి ంది. గురువారం సాయంత్రం మహంతం చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కాగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందిం చారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహన్ని పరిశీలించి శివాజీ నగర్ కు చెందిన విక్కి మృతదేహంగా గుర్తించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

## తక్కల్లపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని బడుగు బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు గురువారం భూమి పూజ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు,బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశంను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ ఇ శ్రేయ, పంచాయతీ కార్యదర్శి పూజిత, ఎ ఎం సి డైరెక్టర్ అల్లకొండ విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి, రాజ గంగారాం తదితరులు ఉన్నారు.